RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 332, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 07 - మార్చి - 2026 , వెల రూ.5/-

## కలరి మార్షల్ ఆర్ట్ ను ప్రయత్నించిన రాహుల్ గాంధీ...



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేరళ పర్యటనలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఇడుక్కి జిల్లాలోని మరియన్ కాలేజీ (కుట్టిక్కనం క్యాంపస్) విద్యార్థులతో ఆయన ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా కేరళ అత్యంత ప్రాచీన యుద్ధ విద్య అయిన 'కలరిపయట్టు' (కలరి) విన్యాసాలను విద్యార్థులతో మిగతా..2లో



## కేరళలో ఎన్నికల ప్రచారం కోసం రేవంత్ సర్కార్ వందల కోట్లు తగలేస్తోంది

- కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఖజానా ఏటీఎంలా మారిందన్న హరీశ్
- ఇక్కడ హామీలను విస్మరించి.. కేరళలో దొంగ ప్రచారం చేసుకుంటున్నారని మండిపాటు
- రాష్ట్రంలో రైతులను మోసం చేశారని విమర్శ

2లో

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ



2లో

- అంబర్ పేట ఫ్లైఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో అడ్డంకులు
- సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్న కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరిన కేంద్ర మంత్రి

# విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం

## 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు

### చిత్తశుద్ధితో ప్రజల ముందుకు వచ్చాం



హైదరాబాద్: మిత్రుడి కోసం చివరి ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని, నేను కూడా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మాదిగ ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శిల్పకళావేదికలో సీఎంకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. చిత్తశుద్ధితో ప్రజల ముందుకు వచ్చాం కాబట్టే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. " మీ లక్ష్యాన్ని సాధించడానికి చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. రిజర్వేషన్ల కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడారు. ప్రజాజీవితంలోకి వచ్చినప్పటి నుంచి మీ సమస్యను చూస్తూనే ఉన్నాను. మీ న్యాయమైన హక్కును సాధించడానికి మీతోపాటు నడిచా. కులాల వర్గీకరణకు సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. అన్ని సమస్యలకు వర్గీకరణ పరిష్కారం కాకపోవచ్చు. మీ సమస్యలు పరిష్కరించేటప్పుడు అడ్డుకునేవారిని మీరే నిలువరించాలి. బాధ్యతతో వ్యవహరిస్తే మీ జాతికి న్యాయం జరుగుతుంది. ప్రగతి ప్రణాళికలో నిర్లక్ష్యంగా ఉండొద్దు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంక్షేమ ఫలాలు అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. మీరు పన్నులు సక్రమంగా వసూలు చేసి ఖజానా నింపితే పేదలకు మేలు జరుగుతుంది. పంచడానికి ప్రభుత్వం వద్ద భూములు లేవు. చదువు ఒక్కటే ప్రజలకు ఇవ్వగలిగే ఆస్తి. విద్య కోసం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రభుత్వ ప్రణాళికలను అమలు చేసేది మీరే. భవిష్యత్‌లో మీ హక్కులకు చట్టబద్ధత కల్పిస్తాం. గత ప్రభుత్వం గొర్రెలు, బర్రెలు, చేప పిల్లలు ఇచ్చింది. కానీ, చెప్పులు కుట్టే ఈ జాతి ప్రజలు డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు కావాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## ఈ నెలాఖరు నాటికి నక్సలిజం పీడ విరగడవుతుంది



ఢిల్లీ: దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని పూర్తిగా తుడిచిపెట్టేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. ఒడిశాలోని కటక్‌లో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) 57వ రైజింగ్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా..2లో

## కొన్ని దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయి



ఢిల్లీ: అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ.. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్య తర్వాత తీవ్రతరమైన ఉద్రిక్తతలను తగ్గించేందుకు "కొన్ని దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ప్రారంభించాయి" అని ఆయన ప్రకటించారు. ప్రాంతీయ మిగతా..2లో



2లో

## నేడు ఢిల్లీలో 110 దేశాల ప్రతినిధులతో సదస్సు...

### ఏపీ బ్రాండ్ ఇమేజ్‌పై సీఎం చంద్రబాబు ప్రజెంటేషన్

- నేడు ఢిల్లీలో రైసినా డైలాగ్ 2026 సదస్సు
- హాజరుకానున్న సీఎం చంద్రబాబు
- సాంకేతికత వినియోగం మరియు సుపరిపాలనపై కీలక ఉపన్యాసం చేయనున్న ముఖ్యమంత్రి
- సదస్సుకు హాజరుకానున్న 110 దేశాలకు చెందిన 2,700 మంది అంతర్జాతీయ ప్రతినిధులు

# జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది

## అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ

- తాజా బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమన్న పవన్
- వైసీపీ హయాంలో విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని వెల్లడి
- రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపం



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ. 3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. మిగతా..2లో

## తెలంగాణలో ముందుగానే ముదిరిన ఎండలు..

- ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- ములుగు జిల్లాలో 39 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
- ఆరు జిల్లాల్లో 40 డిగ్రీలు దాటే అవకాశం, ఆరెంజ్ అలర్ట్ జారీ
- ఉత్తర భారతం నుంచి వీస్తున్న వేడి గాలులే కారణమని వెల్లడి
- మధ్యాహ్నం బయటకు రావొద్దని ప్రజలకు నిపుణుల సూచన



హైదరాబాద్: తెలంగాణలో వేసవి తన ప్రతాపాన్ని ముందుగానే చూపిస్తోంది. మార్చి నెల ప్రారంభంలోనే సూర్యుడు భగభగ మండుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత పెరిగే ఎండల తీవ్రత, ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే మొదలైంది. ఈ ఏడాదిలో తొలిసారిగా నిన్న ములుగు జిల్లా మిగతా..2లో

## ఏపీలో 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం



- సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- 13 నుంచి 16 ఏళ్ల వయసు వారిపై ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉందని వెల్లడి

అమరావతి: సోషల్ మీడియా వినియోగంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో 13 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడుతూ ఆయన ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. రాబోయే 90 రోజుల్లోగా దీనికి సంబంధించి మిగతా..2లో

## విపక్షం లేకున్నా ఐదు కోట్ల ప్రజల కోసమే చర్చలు

- 15 రోజుల పాటు అసెంబ్లీలో చర్చలు జరిపినట్లు చంద్రబాబు వెల్లడి
- గత పాలకుల విధ్వంసం నుంచి ఏపీ పునర్నిర్మాణం జరుగుతోందని ఉద్ఘాటన
- సభలో లేకుండా పారిపోయిన పార్టీ ప్రతిపక్ష హోదా కోసం డిమాండ్ చేస్తోందని ఎద్దేవా
- ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్న సీఎం



అమరావతి: గడచిన పదిహేను రోజులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ వేదికగా కేవలం చట్టాలు చేయడం మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇచ్చేలా అర్థవంతమైన చర్చలు జరిగాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల ముగింపు సందర్భంగా సభలో మిగతా..2లో

## అందుకే మాదిగల వైపు నిలబడ్డా

- మేం మాటలతో గెలవలేదు.. కమిట్‌మెంట్‌తో గెలిచాం
- తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల భాగస్వామ్యం కావాలి
- ప్రజల జీవితాల్లో మార్పు రావాలన్న బలమైన ఆకాంక్షతో 2023 ఎన్నికల్లో కష్టపడి ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు



హైదరాబాద్: చాలా కాలం నుంచి ఎస్సీ వర్గీకరణ అంశం నలుగుతోందని, ఈ అంశాన్ని 20 ఏళ్ల నుంచి గమనిస్తున్నాని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ నిర్వహిస్తున్న ధన్యవాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' మేం మాటలతో గెలవలేదు.. కమిట్‌మెంట్‌తో గెలిచాం. వర్గీకరణ అంశంలో మాదిగవైపు న్యాయం ఉంది. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మాదిగల వైపే నిలబడ్డాను. తెలంగాణ పునర్నిర్మాణంలో మాదిగల మిగతా..2లో

## శ్రీ శేషసాయి లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంకి విరాళలు అందజేత

మండల క్లాత్ ఓనర్స్ అసోసియేషన్ సిరికొండ.



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)మార్చి 06.: సిరికొండ మండలకేంద్రంలో గల గ్రామ కొండపైన వెలిసిన శ్రీ శేషసాయి లక్ష్మి నారాయణ స్వామి దేవస్థానంలో శ్రీ రామ నవమి ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో నవగ్రహ ప్రతిస్థాపన, మరియు సుబ్రమణ్య స్వామి విగ్రహ, వినాయక విగ్రహ, ఇతర విగ్రహాల ప్రతిస్థాపన కార్యక్రమంలో భాగంగా మండల క్లాత్ ఓనర్స్ అసోసియేషన్ సిరికొండ సభ్యులు అంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి దేవస్థానంలో జరుగబోయే కార్యక్రమంలో పలు పంచుకోవాలని ఉద్దేశంతో ఈ యొక్క అసోసియేషన్ తరుపున నుండి 30,000ల రూపాయలు దేవస్థాన ప్రాంగణంలో జరుగుతున్న నవగ్రహ, ఇతర విగ్రహాల ప్రతిస్థాపన కార్యక్రమంలో బాగంగా రేకుల షేడ్ నిర్మాణనికి ఆలయ కమిటీ సభ్యులకి విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పారిపెల్లి శ్రీనివాస్, కట్టజి భానుప్రకాష్, సభ్యులు పారిపెల్లి బీనిలు, రంజిత్ సిరికొండ మండల క్లాత్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి నాగేశ్వర్, ఉపాధ్యక్షులు మాద గంగాధర్, కోశాధికారి మాద లక్ష్మీనర్సయ్య, జనరల్ సెక్రెటరీ పులింటి రంజిత్ కుమార్, సభ్యులు గండ్ల అవినాష్, బైరి నరేశ్వర్, మాద ప్రసాద్, గురుడు గణేష్, ఎండి.అతిక్ ఖాన్, శ్రీరంగ సత్యనారయణ, న్యాలకంటి రాజకీషన్, ఎండి.సల్మాన్, గోష్కోండ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేటలో ప్రశాంతంగా ఇంటర్ సెకండియర్ 7వ రోజు పరీక్షలు



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలం కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్ సెకండియర్ ఏడవ రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ సజావుగా సాగిందని తెలిపారు. ఈ రోజు జువాలజీ--2, మ్యాథ్స్--2, హిస్టరీ--2 మరియు వొకేషనల్ పేపర్లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. కళాశాలకు మొత్తం 70 మంది విద్యార్థులను కేటాయించగా అందులో 69 మంది హాజరై పరీక్షలు రాయగా, ఒకరు గైర్హాజరయ్యారని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రానికి విద్యార్థులు అరగంట ముందుగానే చేరుకోవాలని కూడా సూచించారు. పరీక్షల నిర్వహణలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ క్రాంతి మేడం పర్యవేక్షణలో ఇన్విజిలేటర్లు సదానందం గౌడు, ధ్రువకుమార్, రాణి మేడం, శిరీష మేడం విధులు నిర్వహించారు. కళాశాల సిబ్బంది శ్రీనివాస్ సహా ఇతర సిబ్బంది కూడా పరీక్షల నిర్వహణలో సహకరించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏడవ రోజు పరీక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు.

## మహేశ్వరం సిఐ ఎస్ రాఘువేందర్ రెడ్డిని సన్మానించిన - ఎర్ర చంద్రమోహన్




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చు 06:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వరం సీఐ ఎస్ రాఘువేందర్ రెడ్డికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనసంపల్లి వెంకటేష్ గౌడ్, వినయ్ కార్తీక్ మణికంఠ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో మొక్కజొన్న చెల్లింపులు

మొక్కజొన్న బకాయిలపై కాంగ్రెస్ నేతల హర్షం



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండలంలోని రైతులు మార్క్‌ఫెడ్ మరియు సింగిల్ విండో ద్వారా విక్రయించిన మొక్కజొన్నకు సంబంధించిన బకాయి చెల్లింపులు త్వరలో రైతుల ఖాతాల్లో జమ కానున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో రైతులు పండించిన మొక్కజొన్నను వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా మూడు నెలల క్రితం విక్రయించినట్లు చెప్పారు. అందులో కొందరు రైతులకు రెండు నెలల క్రితమే డబ్బులు జమ కాగా, ఇంకా 561 మంది రైతులకు చెల్లింపులు అందలేదని వివరించారు.ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం మొక్కజొన్న కొనుగోలు బకాయిల చెల్లింపుల కోసం 171 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించినట్లు పేర్కొన్నారు. రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో ఈ డబ్బులు జమ అవుతాయని తెలిపారు.రైతుల సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్‌తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎదురె నాగేశ్వర్, కొట్టం నరేందర్ రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు విస కరుణాకర్ రెడ్డి, నాయకులు రావుల పెంటయ్య, పర్వతాలు, నర్సింలు, హరీశ్వర్ రెడ్డి, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెండున్నర సంవత్సరాలు అయినా అందని గృహ జ్యోతి

**రేషన్ కార్డు ఉన్నా అందని గృహ జ్యోతి**
**తప్పుల సవరణ అవకాశం ఉందా లేదా ?**
**అర్హత ఉండి లబ్ధి పొందని వినియోగదారులు ?**
**ప్రజా సంక్షేమం ప్రజా పాలన ఎవరికి?**
**మధ్య తరగతి ప్రజలకు కాదా?**




నేటి శుభోదయ వికారాబాద్ 06మార్చి : గృహ జ్యోతి పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు విద్యుత్ బిల్లుల భారం తగ్గించేందుకు తీసుకొచ్చిన ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమంగా ప్రకటించబడింది. కానీ ఈ పథకం అమలులో కొన్ని సాంకేతిక సమస్యలు, దరఖాస్తుల్లో జరిగిన చిన్న తప్పులు కారణంగా చాలా మంది అర్హులైన వినియోగదారులు ఇప్పటికీ పూర్తి ప్రయోజనం పొందలేకపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. కొద్ది మందికే పథకం సక్రమంగా అమలవుతుండగా, మరికొంతమంది మధ్యతరగతి కుటుంబాలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి మున్సిపల్ కార్యాలయాలను ఆశ్రయిస్తున్నాయి. పథకంలో నమోదైన సాంకేతిక తప్పులను సరిదిద్దేందుకు అవకాశం ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వ తరఫున నాయకులు, ముఖ్యంగా భట్టి విక్రమార్క పేర్కొన్నప్పటికీ, ప్రస్తుతానికి ఆ అవకాశం ఎప్పుడు ఇస్తారో స్పష్టత లేకపోవడం ప్రజల్లో ఆందోళనకు కారణమవుతోంది. దీనిపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లే సాధారణ వినియోగదారులకు సరైన సమాధానాలు అందడం లేదు. ప్రతి రోజు మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదిస్తున్న ప్రజలకు అక్కడి ఫ్రంట్ ఆఫీస్ సిబ్బంది నుండి సరైన సమాచారం అందకపోవడం, కొన్నిసార్లు కఠినంగా లేదా నిర్లక్ష్యంగా స్పందించడం వల్ల ప్రజలు మరింత నిరాశకు గురవుతున్నారు. ఒక ప్రభుత్వ పథకం గురించి వివరాలు తెలుసుకోవడానికి వచ్చిన సాధారణ పౌరుడికి గౌరవప్రదంగా స్పందించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది. కానీ సరైన సమాచారం లేకపోవడం, సమస్యను అర్థం చేసుకుని మార్గదర్శనం చేయకపోవడం వల్ల ప్రజలు అవమానకర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని వారు వాపోతున్నారు. ఇప్పటికే ఈ పథకం ప్రారంభమై రెండున్నర సంవత్సరాలు గడిచినా, సాంకేతికంగా జరిగిన చిన్న తప్పులను సవరించుకునే అవకాశం లేకపోవడం ప్రజలలో అసంతృప్తిని పెంచుతోంది. నిజంగా ప్రజా పాలన అంటే ప్రజల సమస్యలను వినడం, వాటికి పరిష్కారం చూపడం. కానీ గృహ జ్యోతి పథకం విషయంలో సవరణలకు అవకాశం ఉందా లేదా అన్నదానిపై స్పష్టత లేకపోవడం ప్రజలలో అనుమానాలను కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు పై అధికారులతో సంప్రదించి గృహ జ్యోతి పథకంలో నమోదైన సాంకేతిక తప్పులను సవరించుకునే అవకాశం ఉందా లేదా అన్నదానిపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని మధ్యతరగతి ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు సరైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, ప్రభుత్వ పథకాలపై ప్రశ్నలు అడిగే వారికి గౌరవంగా సమాధానం ఇవ్వడం అధికారుల బాధ్యత అని వారు గుర్తు చేస్తున్నారు. ఇలా చేస్తేనే ప్రజలకు ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలపై నమ్మకం మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ సమస్యలు పరిష్కరించండి

**టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఆధ్వర్యంలో**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం**
**జర్నలిస్టులకు జరుగుతున్న నష్టాన్ని వివరించిన**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ**
**సమాచార శాఖ కమిషనర్ తో చర్చించి పరిష్కరిస్తానని హామీ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల అక్రిడేషన్ మంజూరు విషయంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, అక్రిడేషన్ల జీవో లో ఉన్న ఇబ్బందులు సవరించాలని టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి యూనియన్ నేతలు వినతి పత్రం అందజేసి సమస్యలు వివరించారు. శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి పి.మహేందర్, జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు తదితరులు మంత్రిని కలిసి సమస్యలను వివరించారు. ప్రధానమైన ఎనిమిది డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.



సమాచార శాఖ కమిషనర్ తో చర్చించి జర్నలిస్టులకు ఇబ్బందులు లేకుండా అక్రిడేషన్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా ఉపాధ్యక్షులు మొయినుద్దీన్, జిల్లా నాయకులు ఏలూరి వేణుగోపాలరావు, పసుపులేటి సత్యనారాయణ, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ముంబయిలో సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్, బ్రాహ్మణి దంపతులు





ముంబయి, నేటి శుభోదయ ::: క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ వేడుకకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు హాజరయ్యారు. శుక్రవారం ముంబయి చేరుకున్న మంత్రి లోకేష్ దంపతులు అక్కడ సెయింట్ రెజిస్ హోటల్ లో జరిగిన సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొన్నారు. సచిన్ టెండూల్కర్ కుటుంబం మంత్రి లోకేష్ దంపతులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు అర్జున్ టెండూల్కర్, సానియా చందోక్ లను ఆశీర్వదించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకకు దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు తరలివచ్చారు.



## పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్సంగమం

**ప్రారంభించిన చొప్పకట్లపాలెం సర్పంచ్ కాటేపల్లి అశ్విని**
**నిరంతరం కొనసాగుతుందన్న పల్లా కొండలరావు**
**ధ్యానం శిక్షణ ఇచ్చిన కట్టమూరి పూర్ణ చందర్ రావు**



బోనకల్, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, బోనకల్ మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం లో పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి సత్సంగమం కార్యక్రమం జరిగింది. సర్పంచ్ కాటేపల్లి అశ్విని ప్రారంభించారు. సత్సంగమం వల్ల గ్రామాభివృద్ధికి సహకారం అందించే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు మాట్లాడుతూ సత్సంగమం అంటే మతపరమైన కార్యక్రమాలు కావన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడుకుందాం అన్న తమ సంస్థ లక్ష్యం మేరకు గ్రామంలో రేపటి తరం వారిలో నైతిక విలువలు పెంపొందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఖమ్మం పిరమిడ్ ఆధ్యాత్మిక సంస్థ బాధ్యులు కట్టమూరి పూర్ణ చందర్ రావు విద్యార్థులు, గ్రామస్తుల చేత ధ్యానం చేయించారు. ధ్యానం ద్వారా ఆత్మజ్ఞానం పెంచుకుంటూ మంచి పౌరులతో మంచి సమాజాన్ని రూపొందించవచ్చన్నారు. పిల్లలు ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే ఐదు పనులు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు సభ్యులు కొండేటి అప్పారావు, భక్తాంజనేయ స్వామి ఆలయం చైర్మన్ బొగ్గారపు రామచంద్రయ్య, మలినాధ మహానాగ శివాలయం చైర్మన్ తాళ్లూరి రామారావు, పల్లెప్రపంచం నేత్రనిధి బాధ్యులు చలమల అజెయ్ కుమార్, పూజారి వజ్రాల రాధాకృష్ణ, రచ్చా మధు సూదన్ రావు, కొండేటి ప్రవీణ్ గారు, తన్నీరు రత్నాకర్ రావు, మురళీ గారు, దారెల్లి మురళీకృష్ణ , చామర్తి వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, కంచర్ల వెంకటేష్, ఏడ్నూతల పుండరీ, కొణకంచి ధనమ్మ, వజ్రాల మహాలక్ష్మి, బొగ్గారపు రాజ్యలక్ష్మి, కొండా వరలక్ష్మి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.





## పోరండ్లలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఏర్పాటు

- నూతన అధ్యక్షుడిగా తవిటి అంజయ్య ఎన్నిక.

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 06:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పోరండ్ల గ్రామలో గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కృష్ణయ్య ఆధ్వర్యంలో... గ్రామ సర్పంచ్ మోడీ జయమ్మ కృష్ణయ్య మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఏర్పాటు నూతన అధ్యక్షుడు ఎన్నికలు బిఆర్ఎస్ గ్రామశాఖా అధ్యక్షుడు తవిటి అంజయ్య,ప్రధాన కార్యదర్శి మున్నానూరు మాణిక్యం,ఉపాధ్యక్షుడు తవిటి రవి,యూత్ అధ్యక్షుడు యూత్ ఉపఅధ్యక్షులు మహేష్,పెంజర్ల శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు బీసీ అధ్యక్షుడు ఎర్ర రాజు,బీసీ ఉపాధ్యక్షుడు పిప్పళ్ళ గణేష్, ఎస్సీ అధ్యక్షుడు మోడీ మైపాల్, ఎస్సీ ఉపాధ్యక్షుడు మోడి గణేష్, మైనార్టీ అధ్యక్షుడు ఎండి షశీషాద్దీన్, ఉపాధ్యక్షుడు యండి మథిన్,మహిళా అధ్యక్షురాలు మోడీ ప్రేమలత, మహిళా ఉపాధ్యక్షురాలు రాశేమా, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ పెద్దలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.అధ్యక్షత వహించినటువంటి పెద్దలు మాజీ ఎంపీటీసీ హనుమగళ్ళ చంద్రయ్య,జయమ్మ కృష్ణయ్య సర్పంచ్,పిప్పళ్ళ ముత్యం,మాజీ సర్పంచ్ మున్ననూరు ఓంకా, దయ్యాల బాలరాజ్, తవిటి నరసింహ యాదగిరి, చంద రాజు, పిప్పళ్ళ చిన్న ముత్యం, సంగం లింగమ్మ, సంగం పోశయ్య, తవిటి జంగయ్య,ఈరామౌని శ్రీనివాస్, మోడీ శేఖర్, మోడీ యాదయ్య, జి రామ్ రెడ్డి, గుండంబై శ్రీకాంత్ రెడ్డి,ఎండి గౌస్, ఎర్ర సాయిలు,బిర జంగయ్య, ఎర్ర జంగయ్య వడ్డే శ్రీనివాస్

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

మాజీ ఎంపీ నామ, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర అసెంబ్లీ నియోజకవర్గం, ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామ మాజీ సర్పంచ్ యరమల రేణుక--కృష్ణారెడ్డి దంపతుల కుమారుడు సాంబశివరెడ్డి వివాహం మధిర వాస్తవ్యులు శీలం కాశీ విశ్వేశ్వరరెడ్డి--పద్మ దంపతుల కుమార్తె శ్రావణితో మధిర వైరా రోడ్డులోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్, మధిర అసెంబ్లీ ఇంచార్జి లింగాల కమల్ రాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.



## కళాశాల లో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక



ఖమ్మం, నేటి శుభోదయ :::రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99రోజులయాక్షన్ ప్లాన్ లో భాగంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వఉన్నత విద్యా కార్యదర్శి ఆదేశాలమేరకు కళాశాల విద్య లో శుక్రవారం నుంచి ఈనెల 15వరకు నిర్దేశించిన విధంగా వివిధ అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టేందుకు ఎస్.ఆర్. బి.జి. ఎన్.ఆర్ కళాశాలలోని వివిధ విభాగాధి పతులతో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా ఒక ప్రకటనలో తెలిపారు.




పరిసరాల పరిశుభ్రత, శానిటైజేషన్, రికార్డుల నిర్వహణలో డిజిటలైజేషన్, ఈ గవర్నెన్స్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పనలో చేపట్టివలసిన ప్రాధాన్యతాం శాలను ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక నిర్వహణ లో భాగంగా,ప్రత్యేక సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్.శాస్త్రి, డాక్టర్ సి.హెచ్. శ్రీనివాస్, ఐ.క్యూ.ఏ.సి. కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.సునంద, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ రమాసత్యవతి వివిధ విభాగాధిపతులు ఈసమావేశంలో పాల్గొన్నారని తెలిపారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేయాలి

## తెలంగాణ రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- మార్చి చివరి నాటికి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ పూర్తి చేయాలి
- సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి
- పిల్లలకు మధ్యాహ్న భోజనంలో చికెన్ స్థానంలో చేపలు అందిస్తాం
- 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి మంత్రులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజా ప్రతి నిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలని మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో






ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్సీ తాతా మధు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారే ఆది నారాయణ, మాలోతు రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. 99 రోజుల కార్యాక్రమంలో చేపట్టే కార్యాచరణను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఖమ్మం జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి, పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలన్నారు. ఆర్థిక స్థితిగతులు సహకరించక పోయినా పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల గడపకు చేరేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలని అన్నారు. రైతులు పండించే పంటకు బోనస్ అందించి వారిలో విశ్వాసం కల్పించడమే కాకుండా పేదలకు నాణ్యమైన సన్న బియ్యం రేషన్ ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని అన్నారు. గతంలో మధ్యవర్తులు లబ్దిదారుల పేరిట మీద ఇండ్లు మంజూరు చేయించుకొని డబ్బులు వసూలు చేసుకున్నారని, నేడు అటువంటి లబ్దిదారులకు ఇండ్లు లభించకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్లలో పేదల పట్ల అధికారులు మానవతా దృక్పథంతో పని చేయాలని అన్నారు. క్రీడలలో భవిష్యత్తు ఉంటుందనే భావన యువతకు వచ్చేలా అవసరమైన ఇన్ ఫ్రా అభివృద్ధి కల్పించేందుకు చర్యలు తీసు కుంటున్నామని అన్నారు. గచ్చిబౌలిలో హాకీ క్రీడలు ప్రపంచ స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. క్రీడలలో గాయపడిన క్రీడాకారులకు మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రతి వారం అందించే చికెన్ స్థానంలో చేపలు పెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కోతులు, కుక్కల సమస్య పరిష్కారం కోసం వాటి సంతానోత్పత్తి నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పని తీరు ఆధారంగానే ప్రజలలో ప్రభుత్వం పట్ల స్పందన ఉంటుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యాచరణ సంవత్సరం మొత్తం కొనసాగించాలని ఆయన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సంయుక్తంగా ప్రజలకు సేవలు అందిం చాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి గ్రామం, పట్టణానికి చేరువ చేసేందుకు అనుసరించాల్సిన విధానంపై చర్చించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 సెక్టార్ లకు సంబంధించి రూపొందించిన ప్రణాళిక క్షేత్ర స్థాయిలో కట్టుదిట్టంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్ కు తహసిల్దార్ క్యాడర్ కు తగ్గకుండా ఒక అధికారిని ఇంచార్జి గా నియమించాలని, వీరు ప్రతి వారానికి ఒకసారి వెళ్లి అక్కడ భోజనం నాణ్యత పరిశీలించాలని, అక్కడ ఏదైనా తప్పు జరిగితే సంబంధిత అధికారి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. గ్రౌండింగ్ కాని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఆసక్తి లేని పక్షంలో అదే గ్రామంలో మరో లబ్ధిదారునికి కేటాయించాలని మంత్రి తెలిపారు. మార్చి చివరి వరకు మొదటి విడత మంజూరు చేసిన ప్రతి ఇల్లు గ్రౌండ్ కావాలని అన్నారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా హెల్త్ సెక్టార్ పని తీరు మెరుగ్గా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు అవసరమైన స్టాఫ్ అందుబాటులో ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత ఆధారంగా ఈ కార్యక్రమం అమలుకు నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా డ్రైయిన్ వల్ల ఇబ్బందులు ఎక్కడ ఉంటున్నాయో పరిశీలించి అక్కడ అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని మంత్రి తెలిపారు. మార్చి 12న ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించాలని అన్నారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ సమస్యలు జాయింట్ సర్వే ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఆ నిధుల వినియోగం ఎలా జరుగుతుందో నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ఎకో పార్కుల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు వ్యవసాయ రంగంలో చాలా అంశాల పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పంట మార్పిడి, ఎరువుల, రసాయనాల వినియోగం తగ్గించడం, ఆధునిక సాగు పద్ధతులు వంటి అంశాలను ప్రచారం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ప్రత్యేక కార్యాచరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ, ముఖ్యమంత్రి సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2న గ్రామ స్థాయి, ఏప్రిల్ 16 న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయిలో, మే 22న జిల్లా స్థాయిలో, జూన్ 2న రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 10 ప్రత్యేక అంశాలతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లీయరెన్స్, ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 11 వరకు వైద్య శాఖ, ఏప్రిల్ 13 నుంచి ఏప్రిల్ 18 వరకు ఎరైవ్ ఎలైవ్ పేరిట రోడ్ సేఫ్టీ కార్యక్రమం, ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్






26 వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమం, హౌసింగ్, ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు చైల్డ్ సేఫ్టీ, డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, మే 4 నుంచి మే 10 వరకు వ్యవసాయ శాఖ, మే 11 నుంచి 16 వరకు విద్యాశాఖ, మే 18 నుంచి 23 వరకు యువజన క్రీడా శాఖ, మే 25 నుంచి 30 వరకు మహిళ సంక్షేమం, జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ ప్రాధాన్యతగా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. వార్డ్ మెంబర్ నుంచి సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్ వరకు ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎక్కడ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం పరిధిలో ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 7 నుండి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి స్కూల్స్, బస్టాండ్, ప్రభుత్వ పాఠశాలల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామం, పట్టణాల్లో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ శుభ్రం చేసుకోవాలని, హోటల్స్, ఫంక్షన్ హాల్స్ వద్ద




అధికంగా చెత్త ఏర్పడుతుందని, అక్కడ వాటిని డిస్పోజ్ చేసేందుకు ప్రత్యేక చర్యలు ప్రారంభిస్తామని అన్నారు. మార్చి 14న వీధి కుక్కల బెడద తొలగించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్, కౌన్సిలర్ లకు మార్చి 12న అవగాహన నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. వైద్య శాఖ పరిధిలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల పై వీధి వ్యాపారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో న్యూట్రిషన్ పై అవగాహన కల్పిస్తామని అన్నారు. ఏప్రిల్ 7న వరల్డ్ హెల్త్ డే రోజు వైద్య శాఖలో బాగా పనిచేసే వైద్యులు, సిబ్బందికి అవార్డుల ప్రదానం ఉంటుందన్నారు. ఎయిడ్స్ హెచ్.ఐ.వి. నివారణ చర్యలు, మాతృ శిశు సంరక్షణ, హోమియోపతి, ఆయుష్, నకిలీ మందుల నివారణ దిశగా కార్యాచరణ ఉంటుందని అన్నారు. ఎరైవ్ ఎలైవ్ కార్యక్రమం ద్వారా పోలీస్, రవాణా శాఖ అధికారుల ద్వారా రోడ్ సేఫ్టీ పై వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు. గత 3 సంవత్సరాల డేటా పరిశీలించి జిల్లాలో 50 శాతంకు పైగా ప్రమాదాలు జరిగే 30 జంక్షన్ లను గుర్తించి ప్రమాదాల నియంత్రణకు అవసరమైన జాగ్రత్తలు అక్కడ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు 99 రోజుల కార్యాచరణలో భాగంగా పూర్తి చేసి గృహప్రవేశం చేసేలా కార్యాచరణ అమలు చేస్తున్నట్లు తెలిపారు. చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం ఏప్రిల్ 27 నుంచి మే 2 వరకు ఉంటుందని, ఇందులో అనాథ పిల్లలకు స్పోర్ట్స్ కిట్ పంపిణీ, సైబర్ నేరాలు, గ్యాంబ్లింగ్, లోన్ యాప్ వేధింపులపై దృష్టి సారిస్తామని, బాల కార్మికుల నిర్మూలన, పిల్లలకు అవసరమైన వైద్య చికిత్స, పిల్లల దత్తత సక్రమంగా జరిగేలా అవగాహన ఉంటుందని అన్నారు. వ్యవసాయ శాఖ పరిధిలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు ప్రచారం చేయడం, యూరియా యాప్ బుకింగ్ పై అవగాహన కల్పన ఉంటుందన్నారు. విద్యా శాఖ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలు శుభ్రంగా ఉండేందుకు పాత సామాగ్రి, పాత కంప్యూటర్ ల తొలగింపు కార్యాచరణ చేపట్టామని అన్నారు. పర్యావరణ ప్రాధాన్యత సందర్భంగా పార్కుల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పచ్చదనం పెంపు చర్యలు, ప్లాస్టిక్ నియంత్రణకు మెగా డ్రైవ్ నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు ప్రత్యేక అధికారులను ప్రతి మండలానికి నియమించినట్లు తెలిపారు. 30 రోజుల కంటే ఎక్కువ పెండింగ్ ఉన్న ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేయాలన్నారు. వ్యవసాయ శాఖలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రచారం, రైతు నేస్తం ద్వారా శాస్త్రవేత్తలతో నేరుగా రైతులు సంప్రదించి ఆధునిక సాగు పద్ధతులు నేర్చుకోవడం, యూరియా బుకింగ్ యాప్ లో సమస్యల తొలగింపు వంటి అంశాల లపై దృష్టి సారించామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మున్సిపల్ పాలక వర్గాలను భాగస్వామ్యం చేస్తూ 99 రోజుల కార్యాచరణ అమలు చేయాలన్నారు. గ్రామాలలో ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, ఆధునిక సాగు పద్ధతులు, క్లస్టర్ వారిగా వివిధ పంటల సాగు, పంట మార్పిడి వంటి అంశాలపై



విస్తృతంగా చర్చ జరగాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నీటి సరఫరాతో కూడిన టాయిలెట్స్ నిర్మించాలన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబ శివరావు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం ఇంటి క్రింద 20 వేలు మంజూరు చేసిన లబ్దిదారులకు నేడు ఇందిరమ్మ ఇండ్లు తిరస్కరిస్తున్నారని తెలిపారు. అర్హులకు రద్దు చేసిన ఇండ్లు కేటాయించాలని, జిల్లాలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే సమయంలో అర్హులు అధికంగా ఉన్న పక్షంలో లాటరీ పద్ధతి అనుసరించా లని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్ధి దశ నుంచి క్రీడలు భాగస్వామ్యం చేయాలని, పాఠశాల కరికులంలో క్రీడలు ఒక పార్ట్ గా మారాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్మించే డ్రైయిన్స్ అలైన్మెంట్ సరిగ్గా లేకపోవడం వల్ల కొత్త సమస్యలు వస్తున్నాయని, దీనిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆది నారాయణ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, భద్రాచలం ఐటిడిఎ పీవో బి. రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వివిధ శాఖల ఉమ్మడి జిల్లా అధికారులు, మునిసిపల్ చైర్ పర్సన్లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

### మహేశ్వరం నూతన సీఐ ఎస్ రాఘవేందర్ రెడ్డిని

## సన్మానించిన నయీం ఖాన్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 06:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన 3వ వార్డు సభ్యులు నయీం ఖాన్ మాట్లాడుతూ... మహేశ్వరం పోలీస్ స్టేషన్ నూతన రాఘవేందర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది మహేశ్వరంలో జరిగే.. శాంతిభద్రతలపై ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని నయీం ఖాన్ కోరినట్లు తెలియజేశారు

## కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ పరామర్శ

### రాములమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు మాతృమూర్తి యన్నంశెట్టి రాములమ్మ గురువారం సాయంత్రం కన్నుమూసిన విషయం విదితమే. ఈ సందర్భంగా శుక్రవారం మధిర పట్టణంలోని వారి నివాసం నుంచి స్మశానవాటిక వరకు జరిగిన అంతిమయాత్రలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, జెడ్పీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజు తో పాటు కలిసి ఆయన పాల్గొన్నారు అనంతరం అక్కడ ఆమె పార్థివదేహానికి మాజీ ఎంపీ నామ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యన్నంశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి మాతృమూర్తి మృతి పట్ల నామ తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు.



---

# ఖమ్మంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
### డబ్ల్యూజేఐ వినతికి రాష్ట్ర మంత్రి పొంగులేటి సానుకూల స్పందన
### నియోజక వర్గ కేంద్రాల్లో 'ఇందిరమ్మ మోడల్ హౌస్' లను ప్రెస్ క్లబ్బులకు ఇవ్వాలని డబ్ల్యూజేఐ సూచన
### ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో డబ్ల్యూజేఐ ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి
### అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించి కొన్ని నిబంధనలను మార్చాలని విన్నపం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కేంద్రంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఖమ్మంలోని తన నివాసంలో మంత్రి పొంగులేటిని కలిసిన వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, కో కన్వీనర్లు యెన్నబోయిన శ్రీనివాస రావు, అమరనేని రామకృష్ణ, ఖమ్మం నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి రవీందర్ తదితరులు, జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మరియు నియోజక వర్గ కేంద్రాల్లో అధునాతన ప్రెస్ క్లబ్ భవనాలు నిర్మించాలని, ఖమ్మం జిల్లా అక్రిడేషన్ కమిటీలో 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించాలని, అక్రిడేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన కొన్ని నిబంధనలను మార్చాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ ప్రతినిధుల



విజ్ఞప్తి మేరకు మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఖమ్మంలో అధునాతన 'ప్రెస్ క్లబ్' నిర్మించుకుందామన్నారు. అంతకు ముందు, ఇప్పుడున్న ప్రెస్ క్లబ్ జర్నలిస్టుల అవసరాలకు ఏ మాత్రం సరి పోవడం లేదని, అక్కడ కనీసం పార్కింగ్ స్థలం కూడా లేదని, ఎక్కువ మంది కూర్చోవడానికి ఇబ్బందిగా వుందని డబ్ల్యూజేఐ ప్రతినిధులు మంత్రి దృష్టికి తెచ్చారు. కొత్త ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయించి, అధునాతన భవనం నిర్మించాలని కోరారు. అలాగే, అన్ని నియోజక వర్గ కేంద్రాల్లోనూ స్థలాలను కేటాయించి, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణాలను చేపట్టాలని, వీటి నిర్మాణాలు పూర్తి అయ్యే వరకూ తాత్కాలికంగా నియోజక వర్గాల్లో నిరుపయోగంగా వున్న వున్న ప్రభుత్వ భవనాలను కేటాయించాలని కోరారు. అవకాశం వున్న చోట ఇందిరమ్మ మోడల్ హౌసులను ప్రెస్ క్లబ్బుల నిర్వహణకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



### ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో ప్రాతినిధ్యం కల్పించండి

'వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా' ప్రతినిధులకు ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పించాలని మంత్రి పొంగులేటిని యూనియన్ ప్రతినిధులు కోరారు. ఇది 2017లో ట్రేడ్ యూనియన్ యాక్టు క్రింద నమోదు చేయబడిన సంస్థని, 'భారతీయ మజ్దూర్ సంఘ్'కు అనుబంధంగా పని చేస్తుందని చెప్పారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఈ సంఘానికి అక్రిడేషన్ కమిటీల్లో ప్రాతినిధ్యం దొరకలేదని తెలిపారు. తమ యూనియన్ ప్రతినిధులకు కూడా ఖమ్మం జిల్లా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులకు కూడా 'అక్రిడేషన్ కమిటీ'లో స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు.

### అక్రిడేషన్ కార్డుల జారీలో ఇబ్బందికరమైన నిబంధనలను మార్చండి

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన 'ది తెలంగాణ మీడియా అక్రిడేషన్ రూల్స్ 2025'లో కొన్ని అంశాలు జిల్లాల్లో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు 'అక్రిడేషన్ కార్డులు' పొందడంలో ఇబ్బందిగా మారాయని 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులు మంత్రి పొంగులేటి దృష్టికి తెచ్చారు. ఈ సారి 2,000 నుండి 15, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు (చిన్న పత్రికలు) అసలు జిల్లా కేంద్రంలో అక్రిడేషన్ కార్డులే ఇవ్వడం లేదని పేర్కొన్నారు. 15,000 నుండి 25, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు ఒక్క జర్నలిస్టుకు మాత్రమే కార్డు(మండలం) ఇస్తున్నారని, ఫోటో గ్రాఫర్ కు కూడా లేదని తెలిపారు. అలాగే, 25,000 నుండి 75, 000 వరకు సర్క్యులేషన్ వున్న పత్రికలకు సహితం జిల్లా కేంద్రంలో ఒక జర్నలిస్ట్, ఒక ఫోటో గ్రాఫర్, ఒక మండల జర్నలిస్ట్ కు మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇస్తున్నారని, ఒక వేళ జిల్లా కేంద్రంలో పత్రికను ముద్రిస్తే, ఒక కార్డు అదనంగా ఇస్తున్నారని వివరించారు. ఇవి ఆయా పత్రికల్లో పని చేస్తున్న ఫీల్డ్, డెస్క్ జర్నలిస్టులకు ఏ మాత్రం సరిపోనందున, ప్రతి కేటగిరీలో కార్డులు పెంచాలని, జిల్లా కేంద్రాల్లో పని చేసే క్రైమ్, స్పోర్ట్స్, కల్చరల్, ఎడ్యుకేషన్ జర్నలిస్టులకు కూడా రాష్ట్ర స్థాయిలో ఇచ్చినట్లు 'అక్రిడేషన్ కార్డులు' ఇవ్వాలని, పని చేస్తున్న డెస్క్, వెబ్ సైట్, ఫ్రీలాన్స్, కేబుల్ టీవీ జర్నలిస్టులందరికీ కార్డులు మంజూరు చేయాలని 'డబ్ల్యూజేఐ' ప్రతినిధులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# బైరాగిగూడ పోతురాజు లింగానికి గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీరాములు అందెల

### పోతురాజు లింగాన్ని నేలమట్టం చేసి గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన ముష్కరులను కఠినంగా శిక్షించాలి – శ్రీరాములు అందెల



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 06:) : మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బైరాగిగూడ గ్రామంలో గత అనేక సంవత్సరాలుగా బోనాల సందర్భంగా పూజలు అందుకుంటున్న పురాతన పోతురాజు లింగాన్ని కొందరు దుండగులు ధ్వంసం చేసి నేలమట్టం చేసి, గుప్త నిధుల కోసం అక్రమ తవ్వకాలు చేపట్టిన ఘటన స్థానిక హిందూ సమాజాన్ని తీవ్రంగా కలచివేసింది. ఈ విషయాన్ని గ్రామ పెద్దలు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు కి తెలియజేయగా వెంటనే స్పందించిన శ్రీరాములు ఉదయం హిందూ బంధువులు, గ్రామస్తులతో కలిసి బైరాగిగూడ గ్రామానికి చేరుకొని ధ్వంసమైన పోతురాజు లింగం స్థలాన్ని సందర్శించారు. అనంతరం గ్రామ పెద్దలతో కలిసి పోతురాజు లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దేవతలపై దాడులు చేయడం, ఆలయాలపై దుష్ప్రవర్తనలు చేయడం వంటి ఘటనలు పెరుగుతుండడం చాలా ఆందోళనకరమని అన్నారు. పోతురాజు లింగాన్ని ధ్వంసం చేసి గుప్త నిధుల కోసం తవ్వకాలు చేయడం అత్యంత దారుణమైన చర్య అని ఆయన తీవ్రంగా ఖండించారు. హిందూ దేవాలయాలపై దాడులు చేసే ముష్కరులపై ప్రభుత్వం మరియు పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులను గుర్తించి చట్టపరంగా గట్టి శిక్షలు విధించాలని ఆయన డిమాండ్ చేశారు. హిందువుల విశ్వాసాలను, సంప్రదాయాలను ఎవరు అవమానించినా తాము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. బైరాగిగూడలోని పోతురాజు లింగానికి యథావిధిగా గ్రామస్తులు పూజలు చేసుకునేలా రక్షణ కల్పించాలని కందుకూరు సీఐ వెంకటేశ్వర్లుని కోరారు. అదేవిధంగా పోతురాజు లింగం స్థలాన్ని అభివృద్ధి చేసి ఆలయాన్ని పునర్నిర్మించేందుకు తాను వ్యక్తిగతంగా ముందుండి సహకరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కందుకూరు మండల బిజెపి అధ్యక్షులు నిమ్మ అంజి రెడ్డి, బైరాగిగూడ గ్రామ సర్పంచ్ పల్స కృష్ణ, ఉపసర్పంచ్ ఎలిమినేటి సంజీవ, వార్డు సభ్యులు భగవంత్, మంజుల, నగేష్, లత జంగయ్య, వినోద, దేవేందర్ గౌడ్, కిరణ్, ఏ దేవేందర్, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు శివ గౌడ్, నరేందర్ సురేందర్, అంజయ్య, మైసయ్య, శ్రీకాంత్, జంగయ్య, రవీందర్, బిజెపి సీనియర్ నాయకులు స సాద మల్లారెడ్డి, గంగాపురం అమరేందర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు అశోక్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌర ప్రభాకర్, కందుకూరు మండల సర్పంచులు, తుక్కుగూడ మాజీ కౌన్సిలర్లు, బడంగ్పేట్, మీర్పేట్, డివిజన్ల బిజెపి, బీజేవైఎం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**– మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



హైదరాబాద్ , నేటి శుభోదయ ::: ఇటీవలే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుమారుడి వివాహ అత్యంత వైభవంగా వేడుక జరిగింది. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం అందుబాటులో లేకపోవడం వల్ల శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నందిని లను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసిన, నూతన వధూవరులైన సూర్య విక్రమాదిత్య, సాక్షి లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ తదితరులు ఉన్నారు.

## గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం షాహాబుద్దీన్ ఖాన్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 06:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని 5వ వార్డులో షాహాబుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో.. అభివృద్ధి పనులు వేగవంతం చేయడం జరుగుతుంది ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం సొంత ఖర్చులతో వార్డులో ప్రతి గల్లీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం మరియు గ్రామపంచాయతీ సహకారంతో..5వ వార్డులో షాహాబుద్దీన్ ఖాన్ ఆధ్వర్యంలో... ప్రతి స్తంభానికి వీధిలైట్లు వేయిస్తున్నట్టుగా తెలియపరిచారు అదే విధంగా డ్రైనేజ్ సమస్యలున్న వాటర్ సమస్యలు ఉన్న ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరిస్తున్నట్టుగా తెలిపారు వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా ముందుగా వార్డులో ఉన్న అధికారులను సంప్రదించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది

## అనంతగిరిపల్లి లో 99 రోజుల ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక

### ప్రారంభించిన అర్ధ సుధాకర్ రెడ్డి



నేటి శుభోదయ వికారాబాద్ 06 మార్చి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన ప్రజా పరిపాలనలో భాగంగా ప్రతి మున్సిపాలిటీలో 99 రోజుల ప్రణాళికలతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం పట్టణంలోని ప్రతి వార్డులో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి పరిసరాలను శుభ్రంగా ఉంచడం. తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి వార్డ్ నంబర్ 10 అనంతగిరిపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, వార్డ్ ఆఫీసర్ ఆర్పి మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'కు శ్రీకారం....




నేరేడ్ మెట్ , మార్చి 6:**(నేటి శుభోదయ):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్కాజిగిరిలో 'ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలకు శుక్రవారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాలు మార్చి 6 నుంచి 15 వరకు పది రోజులపాటు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు తెలిపారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం పెంపొందించడం, కళాశాల పరిసరాల అభివృద్ధి, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమాల తొలి రోజున అధ్యాపకులు విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పరిసరాలను కాపాడడం, సామాజిక బాధ్యతతో వ్యవహరించడం వంటి అంశాలపై విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అధ్యాపకులు కళాశాల పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, మౌలిక వసతులు, విద్యార్థులకు సంబంధించిన సమస్యలను గుర్తించారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలపై చర్చించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ బండి రాజు ఆధ్వర్యంలో సిబ్బందితో సమావేశం నిర్వహించి రాబోయే పది రోజుల కార్యక్రమాల కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 22వ వార్డులో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికకు శ్రీకారం

### ప్రారంభించిన లంకా లక్ష్మీకాంత్ రెడ్డి



నేటి శుభోదయవికారాబాద్ 06 మార్చి : వికారాబాద్ పట్టణంలో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని 22వ వార్డులో కౌన్సిలర్ లంకా లక్ష్మీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లో మాట్లాడిన కౌన్సిలర్ లంకా లక్ష్మీకాంత్ రెడ్డి, పట్టణ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని ప్రతి వార్డులో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వీధులు, కాలువలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన పెంచడం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వార్డు ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. అలాగే ప్రజల సమక్షంలో పరిశుభ్రతను కాపాడాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు కూడా పరిశుభ్రత కార్యక్రమాలకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాన్ని మరింత శుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగలమని కౌన్సిలర్ లంకా లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ వార్డు ప్రజలు పాల్గొన్నారు

## కెఎల్ఆర్ కి శుభలేఖను అందజేసిన కాకి ఈశ్వర్ ముదిరాజ్

### కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి ఆహ్వాన పత్రిక ఇచ్చిన ముదిరాజ్ సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 06:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం తుక్కుగూడ లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి పెండ్లి పత్రిక ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ . తమ కుమారుడి వివాహానికి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల నాయకులు గడగూటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్ మహేశ్వరం గ్రామ మాజీ ఉప సర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్ . కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు గడగుటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ యూత్ అధ్యక్షులు స్వర్ణ గంటి ఆకాష్ .తదితరులు పాల్గొన్నారు

## అధిక లోడుతో వెళ్లే లారీల వేగాన్ని నియంత్రించాలని మంథని ఆర్డీవో కు వినతిపత్రం



వినతి పత్రం

గౌరవనీయులైన రెవెన్యూ డివిజనల్ అధికారి ( RDO ) మంథని. గారికి సమర్పించు...

విషయం: మంథని మండలం నాగారం – కన్నాల గ్రామపంచాయతీ పరిధి మీదుగా మంచిర్యాల TO విజయవాడ నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా RG-3 పరిధి లో గల OCP-2 మట్టి కుప్పల నుండి నిత్యం వందలాది లారీలతో మట్టిని తరలిస్తూ ,అధిక లోడులతో లారీలు వెళ్ళడమే కాకుండా అధిక వేగంతో లారీలను నడుపుతున్నారు. ...

ఇట్లు
భవదీయ
బూడిద తిరుపతి
వార్డు సభ్యులు
నాగారం గ్రామపంచాయతీ
మంథని మండలం
బూడిద విష్ణువర్ధన్
BJP పార్టీ మంథని మండల కార్యదర్శి

06 MAR 2026

మంథని , మార్చి–06 నేటి శుభోదయ: జాతీయ గ్రీన్ ఫీల్డ్ హైవే లో రైతులు కోల్పోయిన భూముల పై హైవే నిర్మాణంలోజరుగుతున్న అవకతవకలపై ఈ విషయాలపై కేంద్ర రోడ్డు రవాణా భవనాల శాఖ మంత్రి నితిన్ గడ్కరి కీ, జాతీయ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారికీ ఫిర్యాదు చేస్తానని బీజేపీ పార్టీ మాజీ మంథని పట్టణఅధ్యక్షులు బూడిద తిరుపతి తెలిపారు. మంథని మండలం నాగారం కన్నాల గ్రామపంచాయతీ పరిధి లో మంచిర్యాల నుండి విజయవాడ నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా అర్జీ–3 పరిధిలో గల ఓసీపీ –2 మట్టి కుప్పల నుండి మట్టిని అధిక లోడ్లతో నిత్యం వందలాది లారీలతో మట్టిని తరలించడమే కాకుండా లోడు లారీలు ఓవర్ స్పీడ్ తో నడుపుతున్నారని లారీల వేగాన్ని నియంత్రించి గ్రామాల పరిధిలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నాగారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు బీజేపీ పార్టీ మాజీ మంథని పట్టణ అధ్యక్షులు బూడిద తిరుపతి, బిజెపి నాయకులు బూడిద విష్ణువర్ధన్ లు శుక్రవారం మంథని ఆర్డీవో కు మెమోరండం ఇవ్వడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ నాగారం, కన్నాల గ్రామపంచాయతీ గ్రామాల ప్రజలు మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉండడం వల్ల వృద్ధులు, చిన్న పిల్లలు పాడి పశువులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉన్నదని లారీల వేగాన్ని నియంత్రించేందుకు నాగారం గ్రామంలోని సబ్ స్టేషన్ దగ్గర నుండి నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు జరిగే చోటు వరకు వేగా నిరోధకాలు ఏర్పాటు చేయాలని అంతేకాకుండా లారీలు అధిక స్పీడుతో వెళ్లడం వలన దుమ్ము దూళి లేస్తూ ఇండ్లు, పత్తి చేనులు దుమ్ము తో నిండిపోతున్నాయని ఇట్టి నష్టపోయిన పత్తి రైతులకు ప్రభుత్వం ద్వారా కానీ అట్టి లారీల యజమానుల ద్వారా కానీ నష్టపరిహారం ఇవ్వాలని అదేవిధంగా దుమ్ముదులితో నాగారం కన్నాల గ్రామపంచాయతీ పరిధి ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున ప్రత్యామ్నాయ పరిష్కార మార్గాలు చూపాలని మంథని ఆర్డీవో కు వినతి పత్రం ద్వారా కోరారు.

## ఖేడ్ లో భగవద్గీత పారాయణం, శ్రీ దత్తాత్రేయ ఉత్సవ పల్లకి సేవ ఊరేగింపు

### ఆదిగురువు ఆశీర్వాదం: దత్తాత్రేయుడు జ్ఞానానికి, యోగానికి అధిపతి పల్లకి సేవలో పాల్గొనడం వల్ల ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందుతుంది.



నారాయణఖేడ్ మార్చి 6 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణంలోని దత్తాత్రేయ కాల నీలో ప్రతి నెల మొదటి గురువారం దత్తాత్రేయ స్వామికి ఆలయ ప్రధాన అర్చకుడు సాయి స్వామి దత్తాత్రేయునికి క్షీరాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భం గా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ..18.వ సారీ భగవద్గీత పారాయణం ముగింపు కార్యక్రమం అదే రోజు రాత్రి 7:00 గంటలకు దత్తాత్రేయ ఉత్సవ పల్లకి సేవ స్వామివారి ఊరే గింపు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాత స్వీకరణ దాతగా పారిశెట్టి జగన్ తండ్రి కీ"శే పుండ్లిక్ పటేల్ నారాయణఖేడ్ పట్టణ జంట గ్రామ మైన మంగళ్ పేట్ వారు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మా నించారు. అదే రోజు దత్తాత్రేయ ఆలయ ప్రాంగణంలో రాత్రి 9:00 గంటల నుండి శుక్రవారం ఉదయం 5:00 గంటల వరకు తెలుగు భజన కీర్తనలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మహా శెట్టి కాశీనాథ్ పటేల్, ముత్యాల మహేష్ కుమార్ (ఉపాధ్యాయుడు), భగవద్గీత పారాయణులు దత్తప్ప సౌకరి, మహాశెట్టి శివ్ లింగ్ పాటేల్, పెండ్కర్ దీపక్(ఉపాధ్యాయుడు), ముత్యపు హన్మండ్లు, వడ్ల. జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి

**– ఎండిఓ పల్లి భాగ్యశ్రీ.**



ఏన్కూరు,( ఎమ్మెస్ గోపాలరావు, నేటి శుభోదయ)::: బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని ఏన్కూర్ ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ కోరారు. మండల కేంద్రమైన ఏన్కూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..... విద్యార్థులకు పాఠశాల మొదటి మెట్టు అని ఆమె అన్నారు. పదవ తరగతి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకొని పరీక్షలు ప్రశాంతంగా రాయాలని కోరారు.బాలికలు చదువుతోపాటు ఆట, పాటల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరచాలని ఆమె కోరారు. పాటలు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరవకూడదని ఆమె అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆమె కోరారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని





పురస్కరించుకొని ఎండిఓ పల్లి భాగ్యశ్రీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసవి దేవి లను పాఠశాల ఉపాధ్యాయినీలు చలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మ, ఉపాధ్యాయినీలు చంద్రకళ, సుభాషిని, లలిత, నిర్మల, పీ ఐటీ నర్సయ్య, సీఆర్పీలు భూక్య లచ్చి రామకృష్ణ ప్రసాద్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి

### ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్




నారాయణఖేడ్ మార్చి 6 నేటి శుభోదయ ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం, పాఠశాల మౌలిక వసతుల కల్పనకై నిరంతరము దాతల సహకారంఅందించడం అభినంద నీయమని జడ్.పి.హెచ్.ఎస్ నారాయణఖేడ్ ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్ అన్నారు. శుక్రవారం చంద్రశేఖర్ ఆచార్య మిత్రులు సాఫ్ట్వేర్ ఉద్యోగి సహకారంతో 10 వేల విలువగల ఇన్సులేటర్ పరికరాన్ని పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరం దాతల సహకారంతో 900 మంది విద్యార్థులకు బ్యాగులు విద్యా సామాగ్రి , ఆంగ్ల నిఘంటువులు, క్రీడా సామాగ్రి, క్రీడా దుస్తులు , ఇలా అనేక వసతులు కలిగించడం జరిగిందన్నారు. పీఎం శ్రీ పథకం ద్వారా విద్యార్థులకు వివిధ ప్రాంతాలకు విజ్ఞాన విహారయాత్ర తీసుకెళ్లడం జరిగిందని అదేవిధంగా శుక్రవారం ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా హైదరాబాద్ లో అనూస్ బ్యూటిషియన్ కేంద్రాన్ని సందర్శించడం కోసం విద్యార్థులకు తీసుకు వెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్, దస్సింగ్ , చరణ్ సింగ్ అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## వెల్జాల్ అంగన్వాడీ లో చిన్నారులకు అక్షరాభ్యాసం

### అంగన్వాడీ టీచర్ అయిల్ భూషణమ్మ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి



నేటిశుభోదయ: తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని తలకొండపల్లి మండలం వెల్జాల్ అంగన్వాడి 2వ కేంద్రంలో చిన్నారులకు అక్షరభ్యాసం,అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి,1వ వార్డు సభ్యులు రాచమల్ల కవిత హాజరయ్యారు. భూషణమ్మ మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు,ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం,ఇతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.మరియు 3,నుండి 6 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు ఆధార్ కార్డు తీయించుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి,వార్డు సభ్యులు రాచమల్ల కవిత,ఏఎన్ఎం సువర్ణ,అంగన్వాడీ టీచర్, భూషణమ్మ,ఆశా వర్కర్ సరస్వతి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భవన్స్ వివేకానంద కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు




నేరేడ్ మెట్ , మార్చి 6:**(నేటి శుభోదయ):** భవన్స్ వివేకానంద కాలేజ్ ఆఫ్ సైన్స్, హ్యూమానిటీస్ అండ్ కామర్స్‌లో 2023--26 బ్యాచ్ విద్యార్థులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. "కహానియన్ -- మనం జీవించిన కథలు, మనం ఉంచుకునే జ్ఞాపకాలు" అనే థీమ్‌తో జరిగిన ఈ




కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మధ్యాహ్నం ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.వి.ఆర్.కె చౌదరి, ఎక్స్‌ప్రెషన్స్ క్లబ్ కోఆర్డినేటర్ శ్రీమతి బి. దివ్యరేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యం, సంగీతం, నాటికలతో సాంస్కృతిక ప్రదర్శనలు అందించి సందడి చేశారు. కార్యక్రమం మొత్తం ఉల్లాసభరితంగా సాగింది. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 'బెస్ట్ అవుట్‌గోయింగ్ స్టూడెంట్' పోటీలో వివిధ విభాగాల నుంచి ఎంపికైన 22 మంది ఫైనలిస్టులు వివిధ రౌండ్లలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇందులో బీబీఏ-3ఎ విద్యార్థి శ్రీ వసంత్ 2026 సంవత్సరానికి ఉత్తమ అవుట్‌గోయింగ్ స్టూడెంట్ అవార్డును అందుకున్నారు. అదే సమయంలో కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులను సత్కరించారు. విద్య, పరిశోధన, ప్రచురణలు, సహ పాఠ్య కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రతిష్టాత్మక 'నవరత్న అవార్డులు' ప్రదానం చేశారు. భావోద్వేగభరిత వాతావరణంలో జరిగిన ఈ వీడ్కోలు వేడుకలు విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే జ్ఞాపకాలను మిగిల్చాయి.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న

### ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, -ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్



నారాయణఖేడ్ మార్చి 6 నేటి శుభోదయ ప్రతినిధి : ఖేడ్ మున్సిపాలిటీ 6.వ వార్డ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ పాల్గొని కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలు,అమలు విధానం,ప్రజలకు అందే ప్రయోజనాల గురించి సమగ్రంగా వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం "99 రోజులు - 10 సూత్రాలు - సమగ్ర అభివృద్ధి" అనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమాన్ని జూన్ 6 నుండి జూన్ 12 వరకు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించగా,ఆ కార్యాచరణను విజయవంతంగా అమలు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థంగా చేరేలా చేయడం, స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, ప్రతి వార్డ్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యాలు అని సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాహిర్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు 2.వ వార్డ్ సురేఖ, 5.వ వార్డ్ మహేష్ చౌహాన్, 6.వ వార్డ్ లక్ష్మణ్,9వ వార్డ్ బాణపురం రాజు, 12.వ వార్డ్ షారుఖ్,13.వ వార్డ్ వివేకానంద మహేందర్, పాల్గొన్నారు.అదేవిధంగా అభిషేక్ షేట్కార్, మైతబ్,సుబర్,రామకృష్ణ, గౌస్ చిప్తీ, కొండల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, మొయినొద్దీన్ కురేషి తదితర నాయకులు, మున్సిపల్ అధికారులు ఖేడ్ పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోరాడుదాం - సాధించుకుందాం

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకాన్నిరక్షించుకుందాం.

### పని ప్రదేశంలో నీళ్లు నీడ కరువు.

### కూలీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర ప్రభుత్వం

### సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్



సదాశివపేట మార్చి 6 నేటి శుభోదయ ప్రతినిధి : ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర కు వ్యతిరేకంగా పోరాడుదామని ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందామని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తంగడపల్లి మద్దికుంట గ్రామాల్లో ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకుని వారి గురించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా జ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 200 రోజు పని కల్పించాలని ప్రతి రోజు కూలి 800 రూపాయలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కనీసం కూలి రోజుకు 200 రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పని ప్రదేశానికి పోవడానికి రవాణా కోసం ఖర్చు. గడ్డపార సాన పెట్టుకోవడానికి ఖర్చు కూలీల పెట్టుకోవాల్సిన అవసరం వస్తుంది అన్నారు. వచ్చిన కూలి ఖర్చు అయిపోతే కూలీలకు ఏ విధంగా ఆదాయం పెరుగుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన అన్నారు . ఉపాధి కూలీ పని చేస్తున్న ప్రతికూలికి గడ్డపార పారా ఇతర సౌకర్యాలు తక్షణమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి కూలీ పని చేయబట్టి రెండు నెలలు అవుతుంది ఇంతవరకు కూలి డబ్బులు రాలేదు అన్నారు ప్రతి వారం కూలీ డబ్బులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండుసార్లు ఫోటో తీసే పద్ధతిని వెంటనే విరమించుకోవాలని ఆయన అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చి పేదల పాలిట శాపంగా తయారు చేసింది అన్నారు. నిధులు భారీగా తగ్గించారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడం కోసం కూలీలు అందరూ కలిసి పోరాటానికి సిద్ధపడాలని అయినా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సదాశివపేట ఏరియా కమిటీ సభ్యులు గా రమేష్ గౌడ్ , ఉపాధి కూలీలు మధు సురేష్ బందయ్య చిన్న గొల్ల మల్లమ్మ మానెమ్మ షాను మల్లమ్మ మేరీ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక







నేటి శుభోదయ వికారాబాద్ 06 మార్చి: వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక -- 99 రోజులు" కార్యక్రమం భాగంగా మార్చి 6 నుండి మార్చి 15 వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.వి. గీతాలక్ష్మీ పట్నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో పచ్చదనం పెంపు, పరిశుభ్రత మరియు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు రికార్డుల నిర్వహణను మెరుగుపరచాలని సూచించారు. అలాగే సమర్థవంతమైన పరిపాలన ద్వారా కళాశాల అభివృద్ధి సాధించడంతో పాటు విద్యార్థినీ-విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినీ-విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక'

### - సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




మేడ్చల్ మల్కాజిగిరి, మార్చి 6:**(నేటి శుభోదయ):** ప్రజా ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులందరికీ చేరేలా సమన్వయంతో సమస్యలను పరిష్కరించేందుకు 99 రోజుల పాటు చేపట్టనున్న 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం కీలకంగా మారుతుందని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా



ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం సమర్థవంతమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందని వారిని గుర్తించి వారికి ప్రయోజనాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 10 ముఖ్య అంశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజల వద్దకే వెళ్లనున్నారని తెలిపారు.





రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు గృహాలు కేటాయించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీల అమలుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించామని, అన్ని శాఖల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గృహ నిర్మాణ పనులకు చెల్లింపులు వేగవంతం చేయడంతో పాటు గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూకంబికా అమ్మవారి పూజలో పాల్గొన్న

### - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్



మంథని/పెద్దపల్లి, మార్చి-06 నేటి శుభోదయ : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని శ్రీ నూకంబికా అమ్మవారిని సంకష్ట చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ ఆలయంలో భక్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఈ ప్రాంత ప్రజలందరికీ, ఐష్టశ్వర్యలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించి భక్తులతో ముచ్చటించారు. త్వరలో నిర్వహించనున్న శ్రీ నూకంబికా అమ్మవారి జాతర జరుగుతున్న సందర్భంగా ఏర్పాట్లను వారు పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులకు, సంబంధిత అధికారులను కోరారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున శుభ్రత, తాగునీరు, భద్రత వంటి ఏర్పాట్లపై ప్రత్యేక



శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కోసం, రాబోయే స్థానిక ఎన్నికల కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ సతీమణి, రాజన్న సేవా సమితి చైర్మన్ మనాలి ఠాగూర్,ఆలయ కమిటీ చైర్మన్ జమ్ముల రామారావు ,ప్రధాన కార్యదర్శి రాజేష్ ,మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉరిమెట్ల రాజలింగం, పెద్దపల్లి జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ గద్దల విమల -రాజయ్య, టి టి ఎస్ అంతర్గం గ్రామ సర్పంచ్ ఆంగోతు రవి నాయక్, ఉపసర్పంచి ఉష, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి కోలా రామ్మూర్తి గౌడ్ ,పూదారి సత్తయ్య గౌడ్, గజ్జల నాగరాజ్, ఘంటసాల నాగరాజ్, ఇండిబెల్లి విజయ్, నక్క రాజ్ కుమార్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల వరకే రాజకీయాలు...

## ఎన్నికల తర్వాత అభివృద్ధి కోసం అందరూ కలసి పనిచేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సంగారెడ్డి మార్చ్ 6 నేటి శుభోదయ ప్రతినిధి : కంది మండలం చిమ్నాపూర్ గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఘనంగా ప్రారంభించారు. స్థానిక గ్రామ సర్పంచ్ కృష్ణ గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పంచాయతీ వ్యవస్థ ఎంతో కీలకమని అన్నారు. ఎన్నికలు ముగిసిన తర్వాత రాజకీయ విభేదాలను పక్కన పెట్టి గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు మనపై నమ్మకం ఉంచి ఆశీర్వదించి గెలిపించారని, వారి ఆశలు నెరవేర్చడం మన బాధ్యత అని పేర్కొన్నారు. నూతన పంచాయతీ భవనం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో స్కూల్ భవన నిర్మాణానికి కూడా పూర్తి సహకారం అందిస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కలసికట్టుగా పనిచేస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మం.పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచేందర్ నాయక్, ఆంజనేయులు, ఉప సర్పంచ్ మోతిలాల్, మాజీ జడ్పీటీసీ మనోహర్ గౌడ్ ,సుధీర్ రెడ్డి ,సాయిగౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ గూడ లోని అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



శామీర్ పేట , మార్చి 6:**(నేటి శుభోదయ):** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జగన్‌గూడలోని సంపాన్ బోల్ హోమ్ ఫర్ ది డిసేబుల్డ్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు దుర్గాపతి మధు ఆధ్వర్యంలో మధ్యాహ్నం ఈ సేవా కార్యక్రమం జరిగింది. అనాథాశ్రమంలోని వసతిగృహ నివాసితులకు భోజనాన్ని వడ్డించి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ ప్రో రాయబారి రవిరాజు, శ్రీ సత్యం గురుస్వామి హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల గురువయ్య, రాష్ట్ర జోనల్ సెక్రటరీ జపా మల్లేష్, జిల్లా కార్యదర్శి సామల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమ ర్యాలీ

### మండల ఎంపీడీవో సుర్ణ అదర్స్ గౌడ్ - మండల తహసిల్దార్ శ్రీనివాస్

### మండల ఎంపీఓ రామస్వామి - మండల ఏపీవో ధనుంజయ్ రాజ్






వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ : చిన్నంబావి మండల కేంద్రంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం తొలి రోజు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో రామస్వామి, ఏపీవో ధనుంజయ రాజు ర్యాలీని ప్రారంభించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు చిన్నంబావి మండలంలో వివిధ గ్రామాలలో




99 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, అర్హులైన వారంతా లబ్ధిదారులుగా మారాలని ఆకాంక్షించారు. ర్యాలీ అనంతరం మండల అధికారులు విద్యార్థులు, కాలనీ వాసులతో కలిసి ప్రతిజ్ఞ చేపట్టించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యం, మంచినీటి వసతి, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సువర్ణ ఆదర్శ్ గౌడు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ రామస్వామి, ఏపీవో ధనుంజయ్ రాజ్, ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, భీమయ్య, పంచాయతీ ఆపరేటర్ సంపంగి ఈశ్వర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

### ఎన్.శంకర్, మండల విద్యాధికారి,



సదాశివపేట మార్చ్ 6 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట పట్టణంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల రహమత్ నగర్ మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెంబర్-1 పాఠశాలలను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల రహమత్ నగర్ లో విద్యార్థులకు నిర్వహించిన ఎఫ్.ఎల్.ఎన్ మరియు ఎఫ్.ఎల్.ఎస్(మాక్ టెస్ట్) పరీక్షలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెంబర్-1లో మధ్యాహ్న భోజన పథకం అమలును ఆకస్మికంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటగది నిర్వహణ, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అనే విషయాలను సమీక్షించడం జరిగిందని,విద్యార్థులతో మాట్లాడి భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలను కూడా తెలుసుకోవడం జరిగిందన్నారు. వంటగది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని వంట కార్మికులకు తెలిపారు,అలాగే తాగునీరు, పాత్రల పరిశుభ్రత, నిల్వ విధానం వంటి అంశాలను క్రమంగా పరిశీలించాలని, విద్యార్థుల ఆరోగ్యం మరియు పోషకాహారం దృష్ట్యా మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని పాఠశాల హెచ్.ఎంకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో పాఠశాలల హెచ్.ఎంలు ఇన్షేషాప్ అలీ, శివకుమార్, టీచర్స్, సిఆర్పి రాజేశ్వర్, వంట కార్మికులు మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## మల్కాజ్‌గిరిలో 'వికసిత్ భారత్ యువ పార్లమెంట్'




మల్కాజ్‌గిరి, మార్చి 6:**(నేటి శుభోదయ):** 'వికసిత్ భారత్ ఏ 2047' లక్ష్యంతో యువతను దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో మల్కాజ్‌గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి 'వికసిత్ భారత్ యువ పార్లమెంట్--2026' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం మార్చి 7న సైనిక్‌పురిలోని భవన్ వివేకానంద డిగ్రీ కళాశాలలో జరగనుందని కళాశాల వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, రిజిస్ట్రేషన్లు ఉదయం 8:15 గంటల నుంచి ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. "50 ఏళ్ల అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ): భారత ప్రజాస్వామ్య పాఠాలు" అంశంపై యువత మధ్య చర్చలు జరగనున్నాయి. జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి ఎంపికైన 10 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు చర్చలో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారు. పార్లమెంటరీ విధానాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా జాతీయ అంశాలపై యువతకు చర్చా వేదికగా ఈ కార్యక్రమం నిలవనుందని తెలిపారు. నవ భారత నిర్మాణంలో యువత చురుకుగా పాల్గొనాలని కళాశాల ప్రిన్సిపల్ డా. బండి రాజు, వైస్ ప్రిన్సిపల్ డా. అడవి రాజు, ఎన్ఎస్ఎస్ అధికారులు డా. జగన్, డా. హరిత, డా. ప్రదీప్ విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలంటే..

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళ లోకం ఉద్యమించాలి



మంథని , మార్చి -06, నేటి శుభోదయ: మంథని కోర్టులోని బార్ అసోసియేషన్ హాల్లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాదులు కే. రగోత్తం రెడ్డి , సువర్ణ చంద్రశేఖర్,ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఏ మహేశ్వరి, సిఐటియు శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ జి.జ్యోతి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం వేడుక కాదని అది ఒక సుదీర్ఘ పోరాటాల ఫలితం అని అన్నారు 1901 లో కోఫెన్ హేగన్ లో జరిగిన రెండవ అంతర్జాతీయ సోషలిస్టు సదస్సులో క్లారా జెట్కిన్ చేసిన ప్రతిపాదన మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం ప్రారంభమైందని అన్నారు. 1857 మార్చి 8న న్యూయార్క్ లోని గార్మెంట్ కార్మికులు 10 గంటల పని దినం మరియు మెరుగైన వేతనాల కోసం తొలిసారిగా వీధుల్లోకి వచ్చి పోరాడారని అలాగే 1908 మార్చి 8న 30 వేలమంది మహిళా కార్మికులు పనిచేస్తూ ఆకలితో చావడం కంటే పోరాడుతూ ఆకలితో చావడమే మేలు అనే నినాదంతో భారీ ప్రదర్శన నిర్వహించారని అన్నారు. ఇలా సుదీర్ఘ పోరాటాలకు చిహ్నంగా వచ్చిన అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని దురదృష్టవశాత్తు నేటి పాలకులు కార్పొరేట్ సంస్థలు మార్చి 8 రోజును కేవలం వ్యాపార ప్రకటనలకు వస్తువుల అమ్మకాలకు అందాల పోటీలకు పరిమితం చేస్తూ మహిళా దినోత్సవ వర్గ పోరాట స్ఫూర్తిని నీరుగారిస్తున్నారని విమర్శించారు. మహిళలపై జరుగుచున్న అన్యాయాలపై లింగ వివక్ష పై దోపిడీకి వ్యతిరేకంగా మహిళలకు సమాన హక్కులకై మహిళలోకం చైతన్యవంతమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా నాయకులు మంథని లింగయ్య,విద్యార్థులు కార్మికులు పాల్గొన్నారు.



## మంథనిలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ కార్యక్రమం



మంథని, మార్చి -06 నేటి శుభోదయ: మంథని మున్సిపల్ ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తా లో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ ఎన్.మనోహర్, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమము లో పాలక సభ్యులు వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కుర్ర లింగయ్య, నూకల కమల్, మద్దికట్ల స్రవంతి, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, యేల్లంకి వంశీధర్, మెప్మా సీ ఓ లావణ్య, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సొంతింటి కల నెరవేరింది..

### సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి



సదాశివపేట మార్చ్ 6 నేటి శుభోదయ ప్రతినిధి సదాశివపేట మండలంలోని వెంకటాపురం లోఇందిరమ్మ రాజ్యంలోనే పేదల సొంతింటి కల నెరవేరిందని సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో లబ్ధిదారులు సొంతింటి కల నెరవేర్చుకొని సంతోషంగా నూతన గృహ ప్రవేశాలు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఇంటి బిల్లులు ఆలస్యం చేయకుండా దశల వారీగా బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తుండడంతో సకాలంలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకుంటున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని అన్నారు. పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సాధ్యమన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విధంగా మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ , సదాశివపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న. సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్. మండల బీసీ సెల్ అధ్యక్షుడు డి. కృష. ఉప సర్పంచ్ మహేందర్. వార్డ్ సభ్యులు ఉ మాజీ కోఆప్షన్ ఖలీల్ మరియు గ్రామ సెక్రటరీ ఇమ్రాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. నరేందర్. శ్రీకాంత్ ప్రేమనాథం మరియు వివిధ గ్రామాల సర్పంచ్లు. బలరాం శ్రీనివాస్. మోహనగౌడ్. సత్యనారాయణ. దుర్గాప్రసాద్.మండలకాంగ్రెస్ నాయకులు. నవీన్. ప్రభు. చింటుగౌడ్. రత్నాకర్ రెడ్డి. మాచెందర్. కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్‌లో శ్రమదానంతో పరిశుభ్రత ప్రతిజ్ఞ



శామీర్ పేట , మార్చి 6:**(నేటి శుభోదయ):** అలియాబాద్ పురపాలక సంఘం పరిధిలో 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక'లో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కింద శుక్రవారం పట్టణ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో శ్రమదానం చేసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్,సిబ్బంది సహకారంతో పారిశుధ్య కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించి అలియాబాద్ మున్సిపాలిటీని ముందువరుసలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, వైస్ చైర్‌పర్సన్ కన్‌రెడ్డి మాలతి, వార్డు కౌన్సిలర్లు గాదె వెంకటేష్, గూదె వెంకటేష్, కైరా గణేశ్, ముద్దం సుధాకర్ రెడ్డి, కోడూరి మౌనిక, సరసం వనజ, జస్వంత్ రెడ్డి, అప్పవత్ వెంకటేష్, ఏఈఈ సనా షాహీన్, ఇంచార్జి మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ రెవెన్యూ ఆఫీసర్ వేణుగోపాల్, ఇంచార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, నాయకులు కంఠం కృష్ణ రెడ్డి, కోడూరి దినేష్, తూము శ్యామ్, మహిళా సంఘాలు, పట్టణ వాసులు పాల్గొన్నారు.



### యాక్షన్ ప్లాన్ అమలు కీలకం! ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని వెల్లడి



సంగారెడ్డి మార్చ్ 6 నేటి శుభోదయ ప్రతినిధి : క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన యాక్షన్ ప్లాన్ అమలు కీలకమని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మెదక్ కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు కావాలని ఆమె అన్నారు. ప్రతి శాఖ అధికారి సమయపాలన పాటిస్తూ, అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో పూర్తి చేయాలనిసూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని నిర్మల జగ్గారెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. యాక్షన్ ప్లాన్‌లో నిర్ణయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.



### జిల్లా అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలి ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల్లో పారదర్శకత ఉండాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు పేద ప్రజలకు అందే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. అధికారులు గ్రామాల వారీగా ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ శెట్కార్, రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు రోహిత్ రావు, సంజీవ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ కాలనీ సొసైటీలో అక్రమాల ఆరోపణలు

### హైకోర్టు ఆదేశాల అమలుపై నేడు విచారణ - రూ.13 కోట్ల నష్టం జరిగిందని సభ్యుల ఆరోపణ




నేరేడ్ మెట్,మార్చి 6:**(నేటి శుభోదయ):** మేడ్చల్ జిల్లా పరిధిలోని డిఫెన్స్ కాలనీ సొసైటీలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. సొసైటీ నిర్వహణలో తీవ్ర అవకతవకలు జరిగి సుమారు రూ.13 కోట్ల మేర నష్టం వాటిల్లిందని మాజీ సైనికులు, సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు సహకార శాఖ అధికారులు చర్యలు వేగవంతం చేశారు. సొసైటీ వ్యవహారాలపై జిల్లా సహకార అధికారి (డీసీఓ) ఇప్పటికే పలు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా నిర్వాహకులు వ్యవహరిస్తున్నారని సభ్యులు ఆరోపించారు. డీసీఓ నోటీసులో ఐ. రాజారావును అర్హత లేని సభ్యుడిగా పేర్కొనడంతో పాటు, డి. నాగేశ్వరరావును సెక్షన్--52 విచారణ పూర్తయ్యే వరకు పదవి నుంచి తప్పించాలని సూచించినట్లు తెలిపారు. అయినప్పటికీ యూనియన్ బ్యాంక్ ఖాతా నుంచి అధ్యక్షుడు, కార్యదర్శి కలిసి సుమారు రూ.2 లక్షలు అనధికారికంగా ఉపసంహరించుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కమ్యూనిటీ హాల్ అద్దెల పేరుతో డబ్బులు అక్రమంగా వసూలు చేయడంతో పాటు 2023--24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఖాతాలను ఇప్పటివరకు ఆడిట్ చేయలేదని సభ్యులు పేర్కొన్నారు. నగదు లెడ్జర్లు కూడా సంబంధిత అధికారుల వద్దనే ఉంచినట్లు తెలిపారు. డీసీఓ ఆదేశాల తర్వాత కూడా ఐ. రాజారావు సంతకంతో సర్క్యులర్లు జారీ చేసి సాధారణ సభ (జీబీఎం) నిర్వహించడం, అందులో తీసుకున్న నిర్ణయాలు చట్టబద్ధం కాదని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇక సొసైటీకి చెందని వ్యక్తులకు ప్లాట్లు కేటాయించడం వల్ల సుమారు రూ.13 కోట్ల నష్టం జరిగినట్లు సభ్యులు ఆరోపిస్తూ, వ్యవసాయ--సహకార శాఖ ప్రధాన కార్యదర్శి జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి గౌరవ హైకోర్టు ఆదేశాల అమలులో భాగంగా డీసీఓ కార్యాలయంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ జరగనుంది. సహకార శాఖ అధికారి వి. నాగలింగాచారి లేఖ నెం.1367/2008-ఎ (తేదీ 28-02-2026)తో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అయితే కేసుకు సంబంధించిన కొంతమంది సభ్యులు నోటీసులు స్వీకరించేందుకు నిరాకరిస్తున్నట్లు సమాచారం. దీంతో తుది నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



ఏన్కూరు,నేటి శుభోదయ:: ఏన్కూరు మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీస్ పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం మదర్ థెరిసా యూత్ ఆధ్వర్యంలో పరీక్షలకు సంబంధించిన ఫ్యాడుల ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుగులోత్ సుమలత, మహేష్ హాజరై విద్యార్థులకు ఫ్యాడుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాబోయే పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమమైన ఫలితాలు సాధించాలని, ఉత్తమ ర్యాంకులను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. క్రమశిక్షణతో చదివే చదువు జీవితానికి వెలుగునిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు కేశపాటి కృష్ణ, ఏర్పుల రవి, ఏర్పుల సురేష్, నరేష్ మేడశీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## జొన్న పిన్ని రామారావు కు నివాళులు



ఏన్కూర్, నేటి శుభోదయ:: ఏన్కూర్ మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన జొన్నపిన్నీ రామారావు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆయన నివాసానికి వెళ్లి రామారావు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాదావత్ బాలాజీ, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, కూరాకుల వెంకటేశ్వర్లు, భూక్య బాలాజీ, బానోతు వీరు నాయక్, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వస్తువులు పంపిణీ



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ మండలం (నేటిశుభోదయ)మార్చి 06.: భీంగల్ మండలం డీ.బి.తండ సేవలాల్ సంఘం ఆధ్వర్యంలో ధర్పల్లి మండలంలోని డీ.బి తండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్, టై బెల్టు, ఐడి కార్డులు, బూట్లు మరియు మైక్ సెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సంఘం అధ్యక్షులు భూక్యా లింబాద్రి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థుల అభివృద్ధికి సమాజం సహకారం చాలా అవసరమని తెలిపారు. ముఖ్యంగా ఈరోజు విద్యార్థులకు స్పోర్ట్స్ సామగ్రి అందజేసిన గౌరవనీయులు శ్రీమతి లలిత ఉ శ్రీ గుగులోత్ రమేష్ గారిని సేవాలాల్ సంఘం తరపున ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గుగ్లోత్ స్వామి ా×దీూా ధర్పల్లి మండల్ అధ్యక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మైత్రి గంగాధర్, అధ్యపాక బృందం, సేవాలాల్ సంఘం ఉపాధ్యక్షులు గుగులోత్ సురేష్, ప్రధాన కార్యదర్శి బోద అరుణ్, క్యాషియర్ బాధవత్ లింబాద్రి మరియు సంఘ సభ్యులు బాధవత్ భూషన్, భూక్య నాగార్జున్ భూక్య సిసిందర్, భూక్య సుమన్, అలాగే పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో పరిశుభ్రత కార్యక్రమం....




మల్కాజిగిరి, మార్చి 6:**(నేటి శుభోదయ):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 'ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయ పరిసరాల్లో పేరుకుపోయిన పనికిరాని వస్తువులు, విరిగిపోయిన ఫర్నిచర్, ఇతర వ్యర్థాలను తొలగించి కార్యాలయ ప్రాంగణం, విభాగాల్లో శుభ్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్ జాకీయ సుల్తానా, సూపరింటెండెంట్ ఇంజనీర్ లక్ష్మణ్, సూపరింటెండెంట్లు ఆనంద్ కుమార్, నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# తుర్కపల్లి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న బీర్ల అయిలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 6 (నేటి శుభోదయ) తుర్కపల్లి మండలం వేల్పుపల్లి , నాగాయపల్లి గ్రామంల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులలైన కూరెళ్ల పద్మ అశోక్, ధారవత్ మౌనిక ప్రవీణ్,కు పట్టు బట్టలు పెట్టి,యాట పొట్టేలు ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రజాపాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని అన్నారు. ప్రతి పేద కుటుంబం గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎదులాపురం మున్సిపాలిటీ లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఏఐఎస్ఎఫ్ వినతి




ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని అదే విధంగా ఖమ్మం రూరల్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నెలకొల్పాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బుర్ర మనోజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం మండలం లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో భాగంగా ఏఐఎస్ఎఫ్ పాలేరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పొంగలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బూర మనోజ్ మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ 8000 కోట్ల పైచిలుకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఆయన అన్నారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయక డిగ్రీ పీజీ అయిపోయిన విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో అనేకమంది విద్యార్థులు తమ ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో జూనియర్ కళాశాల లేక అనేక మంది విద్యార్థులు పదో తరగతి పాసైన విద్యార్థులు ఇటు ఖమ్మం లేదా కూసుమంచి పరిసర ప్రాంతాలకు వెళ్లి విద్యార్థులు విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొంటుంది. కావున ఇక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాల నెలకొల్పడం ద్వారా ఇక్కడున్న పేద వర్గాల విద్యార్థులకు విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో బూర నవీన్, జంగాల వాసు, బొంపెల్లి ఉదయ్, మహేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ కు కన్వీనర్ గా గోపాల్ రావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ కు కన్వీనర్ గా శ్రీ గోపాల్ రావు నియమించారు.అలానే కో- కన్వీనర్లుగా శ్రీ కిషోర్ శ్రావణ్ కుమార్ నియమించినందుకు ఖమ్మం జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులందరి తరపున గౌరవ ఆత్మీయ తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు ,ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ కార్య వర్గ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గౌరవ పెద్దలు,ఏ గొప్ప ఆశయం కొరకు, ఈ అసోసియేషన్ ఏర్పాటు చేశారో, అట్టి ఆశయాన్ని వమ్ము చేయకుండా,సమాజానికి ఉపయుక్త మయ్యే, సేవా పూర్వక దృక్పధం తో, ఖమ్మం జిల్లా అసోసియేషన్ కూడా అందరి గౌరవ సభ్యుల ఆదర్శ వంతమైన సూచనలను స్వీకరిస్తూ, సంఘ ప్రతిష్ట పెంపొందించుట కొరకు మీ సూచనలు, సలహాలు పాటిస్తూ, మా వంతు గా కృషి చేస్తామని ,ఖమ్మం జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ తరుపున హామీ ఇస్తూ మరొక్క సారి గౌరవ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు అందరికి కృతజ్ఞతాభివందనాలు

# జియా చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

## జియావుద్దీన్ జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

## పది విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలి

## జియా సార్ కుమారుడు జావిద్




ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామానికి చెందిన అమరజీవి, యుటిఎఫ్ ఉమ్మడి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, ఖమ్మం జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ జియావుద్దీన్ గత ఏడాది గుండెపోటు తో మృతి చెందారు. జియా సార్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు నవతెలంగాణ ఖమ్మం రీజినల్ మేనేజర్ సయ్యద్ జావిద్ జియా చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శుక్రవారం సుబ్లేడు జిల్లా పరిషత్ పాఠశాలలో ఆరవ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, పరీక్ష ప్యాడ్స్ సయ్యద్ జీయావుద్దీన్ జ్ఞాపకార్థం పంపిణీ చేశారు. స్కూల్ హెడ్మాస్టర్ గోపాలరావు అధ్యక్షతన జరిగిన సభలో గ్రామ సర్పంచ్ సంగబత్తుల స్వాతి రెడ్డి మాట్లాడుతూ.. జియా సార్ జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలకు చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం జియా సార్ కుమారుడు సయ్యద్ జావిద్ మాట్లాడుతూ.. తన తండ్రి జ్ఞాపకార్థం మరిన్ని సేవా కార్యక్రమాలకు చేపడతానని తెలిపారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో బాగా రాసి పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని చెప్పారు. మీకు భవిష్యత్తులో అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ రిటైర్డ్ టీచర్ వనవాసం జనార్దన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు సంగబత్తుల సుమన్ రెడ్డి, సీఐటీయూ మండల నాయకులు వశపోంగు వీరన్న, ఉపసర్పంచ్ భూక్యా కానీల్ కుమార్ నాయక్, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు రవిబాబు, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్డ్ మెంబర్స్ భూక్యా అచ్చమ్మ, సతీష్,మాజీ సర్పంచ్ లు, భూక్యా వీరన్న నాయక్, మాజీ ఉపసర్పంచ్ బత్తుల వెంకటనారాయణ, మాజీ వర్డ్ మెంబర్స్, గుంజ యలమంద, గద్దం కరుణాకర్ రెడ్డి, గంధసిరి నవీన్, చంద్ పాషా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# విధుల్లో నిర్లక్ష్యం...విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 06:): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరీ 25వ తేది 2026 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయినాయి.లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకి సంబంధించిన పరీక్షలు కాబట్టి రాష్ట్ర స్థాయి అధికారులు,ప్రతి జిల్లా నుంచి కలెక్టర్లు మరియు ఎస్పీలు మరియు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారులు ప్రతి ఒక్కరూ క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలిస్తూ పరీక్షలు సజావుగా నిర్వహిస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క పరీక్ష కేంద్రంలో నిర్లక్ష్యం వలన ఏదైనా పొరపాటు జరిగితే లక్షలాది మంది విద్యార్థులపై ప్రభావం చూపెడుతుంది మహేశ్వరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రంలో విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.ఈ రోజు పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు తీసుకోవడానికి మోడల్ స్కూల్ చీఫ్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఇ.గోపి గారు పోలీస్ స్టేషనుకి రాకుండా పరీక్షా కేంద్రానికి ఉదయం 8.45 గంటలకు చేరుకోకుండా 10.15 లకు చేరుకున్నాడు.విధుల్లో నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాలుపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు మరియు తల్లితండ్రులు డిమాండ్ చేస్తున్నారు ఈ విషయంపై ఒక రిపోర్టర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి గారికి ఫోన్ కాల్ చేసి అడగగా.. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యపు సమాధానం లేట్ అయిన విషయం వాస్తవమే ఎగ్జామ్స్ సాఫీగా జరిగాయి పేపర్ స్టేట్మెంట్లలో మరి ఈ వార్త రాయొచ్చా అని అడగగా వేసుకోండి అని సమాధానం ఇచ్చాడు పోలీస్ స్టేషన్ కస్టర్డ్ నరసయ్యను ఫోన్ కాల్ చేసి అడగగా మేము రోజు లాగా బందోబస్తు వచ్చి 8:30 వరకు సెంటర్లో పేపర్స్ అందజేసి వెళ్లడం జరిగింది అని వివరణ ఇచ్చాడు దీనిపై ఎవరి నిర్లక్ష్యం ఉంది ఒక రిపోర్టర్ కి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఏంటి దీని వెనకాల ఎవరి హస్తం ఉంది విద్యార్థుల భవిష్యత్తు ఏమైపోవాలి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# మంథని నియోజకవర్గంలోని 5 మండలాలకు ఉపాధి హామీ పథకం కింద రూ.6.83 కోట్ల నిధులు

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో గ్రామీణ అభివృద్ధి పనులకు నిధుల మంజూరు



మంథని, మార్చి -06 నేటి శుభోదయ : మంథని నియోజకవర్గం కు చెందిన ఐదు మండలాల్లో గ్రామీణ అభివృద్ధి పనుల కోసం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ( ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ) కింద రూ.6 కోట్ల 83 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైన్లు మరియు ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. మంజూరైన నిధుల్లో మంథని మండలానికి రూ.298 లక్షలు, ముత్తారం మండలానికి రూ.110 లక్షలు, రామగిరి మండలానికి రూ.140 లక్షలు, కమాన్పూర్ మండలానికి రూ.85 లక్షలు, పాలకుర్తి మండలానికి రూ.50 లక్షలు కేటాయించారు. మంథని మండలంలోని అడవిసోమన్పల్లి, ఆరెంద, బెస్తపల్లి, భట్టుపల్లి, బిట్టుపల్లి, చిల్లపల్లి, చిన్నఓదెల, దుబ్బపల్లి, ఎక్లాస్పూర్, గద్దలపల్లి, గోపాల్పూర్, గుమ్నూర్ (లక్ష్మీపూర్), గుంజపడుగు, కాకర్లపల్లి, కన్నాల (వేంపాడు), ఖానాపూర్, ఖాన్సాయిపేట, లక్కేపూర్, మైదుపల్లి, మల్లేపల్లి, నాగారం, నగరంపల్లి, నాగేపల్లి (స్వర్ణపల్లి), పోతారం, పుట్టపాక, సిరిపురం, సూరయ్యపల్లి, తోటగోపయ్యపల్లి, ఉప్పట్ల, వెంకటాపూర్ గ్రామాలకు నిధులు కేటాయించారు. ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్, ధర్యాపూర్, హరిపురం, ఇప్పలపల్లి, జిల్లెల్లపల్లి, కేశనపల్లి, ఖమ్మంపల్లి (రంగయ్యపల్లి), మచ్చుపేట, మైదంబండ, ముత్తారం, పారుపల్లి, పోతారం, సీతంపేట గ్రామాలకు నిధులు మంజూరయ్యాయి. రామగిరి మండలంలోని ఆదివారంపేట, బేగంపేట, బుధవారంపేట, చందనాపూర్, జల్లారం (సింగరెడ్డిపల్లి), కల్వచెర్ల, లద్నాపూర్, లొంకకేసారం, ముస్త్యాల, నాగేపల్లి, నవాబ్పేట, పన్నూర్, రాజాపూర్, రత్నాపూర్, సుందిళ్ళ గ్రామాలకు నిధులు కేటాయించారు. కమాన్పూర్ మండలంలోని గొల్లపల్లి, గుండారం, జూలపల్లి, కమాన్పూర్, నాగారం, పెంచికల్పేట, పేరపల్లి, రొంపికుంట, సిద్దిపల్లి గ్రామాలకు నిధులు మంజూరయ్యాయి. పాలకుర్తి మండలంలోని బామ్లానాయక్ తండా, జీడీనగర్, కన్నాల, రాణాపూర్ గ్రామాలకు నిధులు కేటాయించారు.

# డిడియు, జికేవై - రిటైల్ అండ్ సేల్స్ అసిస్టెంట్ (మహిళలకు మాత్రమే) లకే శిక్షణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం (మహిళా ప్రాంగణం), టేకులపల్లి, ఖమ్మం నందు, నిరుపేద, అనాధ, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు వివిధ కోర్సుల యందు శిక్షణ ఇవ్వనున్నట్లు మహిళా ప్రాంగణం అధికారిణి డాక్టర్ విజేత వేల్పుల పేర్కొన్నారు. ఇందులో భాగంగా నూతనంగా రిటైల్ అండ్ సేల్స్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ ను ప్రారంబించ బడుతున్నట్లు మహిళా ప్రాంగణం అధికారిని వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలిపారు. 'రిటైల్ అండ్ సేల్స్ అసిస్టెంట్ ప్రోగ్రామ్' అనేది దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన కింద ఒక నైపుణ్య శిక్షణ. ఇది గ్రామీణ యువతను రిటైల్ రంగంలో అవసరమైన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి రూపొందించబడింది. ఈ శిక్షణ పూర్తిగా ఉచితం. 100 శాతం ఉద్యోగ నియామక మద్దతును అందించడంపై దృష్టి పెడుతుంది. సాఫ్ట్ స్కిల్స్, ఐటి, ఆంగ్లంలో శిక్షణను కలిగి ఉంటుంది.

### అర్హతా వివరాలు

10వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలి.
18 - 35 సంవత్సరముల వయస్సు కలిగిన వారై ఉండాలి.
3 నెలల కాల పరిమితి (శిక్షణా కాలము),
ఉచిత భోజన సౌకర్యంతో పాటు హాస్టల్ వసతి కూడా కల్పించబడును.

ఖమ్మం జిల్లా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళలు ఇట్టి అవకాశమును సద్వినియోగించుకోగలరు. దరఖాస్తుతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫొటోస్, ఆధార్ కార్డు, 10వ తరగతి మర్క్స్ మెమో, ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు జిరాక్సులు జతపరచవలెను. శిక్షణానంతరము ప్రభుత్వామోదితమైన సర్టిఫికెట్ ఇవ్వబడును, దరఖాస్తులు ఇవ్వవలసిన వారు, ఇతర వివరములకు కార్యాలయ పనిదినములో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 లోపు మహిళా ప్రాంగణం ఆఫీసు నందు సంప్రదించగలరు. లేదా ఫోన్ నెంబర్ 7660022512 అండ్ 7660022513 నందు సంప్రదించగలరని స్థానిక ప్రాంగణాధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

# ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కు శ్రీకారం

## చీపుర్లు పట్టి పరిసరాలను శుభ్రం చేసిన సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి మార్చి 06 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలంలోని పెంజర్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికకు శుక్రవారం సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. ఐదు దశల్లో జరిగే కార్యక్రమాల్లో సంక్షేమం, పిల్లల భద్రత, డ్రగ్స్ కు అడ్డుకట్ట, రైతు సంక్షేమం, విద్య, యువత క్రీడలు, మహిళలు, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల శుభ్రత వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ తెలిపారు.పెంజర్ల గ్రామపంచాయతీ పరిసరాలను శుభ్రం చేసిన చెత్తను ట్రాక్టర్ లో వేసి క్లీన్ అండ్ గ్రీన్ నాంది పలికారు.

# వేసవిలో మంచి నీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## పబ్లిక్ హెల్త్, రోడ్డు మరియు భవనాల శాఖ, భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 06 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలలో గ్రామపంచాయతీలో వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి సరఫరా పరిస్థితిని ప్రతిరోజు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. మండలాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎక్కడైనా సరే పైప్ లైన్ లీకేజి జరిగితే తక్షణమే స్పందించి లైకేజీలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. మండలాల వారీగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. అమృత్ స్కీమ్ లో భాగంగా చేపడుతున్న ట్యాంక్ ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని కోరారు. అదేవిధంగా మిగిలిన పైప్ లైన్ కనెక్షన్ తో పాటు ట్యాప్ కనెక్షన్లు కూడా త్వరగా ఇవ్వాలని కోరారు.షాద్ నగర్ పట్టణంలో పైప్ లైన్ తవ్వకాలు,కేబుల్ లైన్ తవ్వకాలు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, అనుమతులతో జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కవిత,రోడ్డు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సందీప్,అబ్దుల్ బారి,అన్ని మండలాల మిషన్ భగీరథ గ్రిడ్,ఇంట్రా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, మున్సిపల్ డిఇ నరేష్,పబ్లిక్ హెల్త్ డిఇ సాజిద్ ,ఇలియాస్ పాల్గొన్నారు..

# బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు 08-03-2026 సాయంత్రం 6:30 గంటలకు మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ తమ్ (డిన్నర్)



సదాశివపేట మార్చ్ 6 నేటి శుభోదయ ప్రతినిధి : పట్టణంలోని హుసేని మైదాన్, పిట్టలకేరి (బస్ స్టాండ్ ఆపోజిట్) వద్ద 08-03-2026 సాయంత్రం 6:30 గంటలకు బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు చేస్తున్న మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ మరియు తమ్ (డిన్నర్) కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు కామెల్ అన్సర్, ఈద్గా కమిటీ అధ్యక్షుడు అక్బర్ హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్ నసీరుద్దీన్, కలీం పటేల్, బి.ఆర్.ఎస్ నాయకులు జలీల్, ఖాజా, వహాబ్ యాదుల్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ముబిన్ మోహియోద్దీన్, హుద్దూస్, గౌస్ మాల్యా, నాయబ్ మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి పిలిగుండ్ల వీరేశం, లతీఫ్, జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ప్రతిభా పరీక్షల్లో శ్రీ చైతన్య స్కూల్ విజయం




వరంగల్ ప్రతినిధి : మార్చి 06, నేటి శుభోదయ.: విద్యార్థులు తమ ప్రతిభను పట్టుదల,నిరంతర శ్రమ, దృఢ సంకల్పం, పెంపొందించుకుంటే జీవితంలో ఏ లక్ష్యమైన సాధించగలరని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య, అన్నారు. శ్రీ చైతన్య, నర్సంపేట బ్రాంచ్ విద్యార్థులు జాతీయ స్థాయి ప్రతిభ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్రీ చైతన్య స్కూల్ నర్సంపేట బ్రాంచ్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి ప్రతిభా పరీక్ష లో ఐఎన్ టిఎస్ఓ ఫైనల్ లెవల్ ఫలితాలు 2025--26లో అద్భుత ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించారని పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు గ్రాండ్ ప్రైజ్, గోల్డ్ మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికేట్లు సాధించి పాఠశాలకు గౌరవం తీసుకువచ్చారు..ఈ సందర్భంగా 4వ తరగతి విద్యార్థి రాకం కృతిక్ గ్రాండ్ ప్రైజ్ లెనోవో లాప్టాప్ తో పాటు గోల్డ్ మెడల్ సాధించాడు. 6వ తరగతి విద్యార్థిని చిర్లాంచ హన్విక మొదటి బహుమతి లెనోవో ట్యాబు , 3వ తరగతి విద్యార్థిని స్మైలీ జెట్టి మరియు 7వ తరగతి విద్యార్థి బూస సురేష్ రెండవ బహుమతి సాధించారు. అలాగే 8వ తరగతి విద్యార్థులు దొంతి సమిక్ష, కోడి పవన్ కుమార్ మూడవ బహుమతి గెలుచుకున్నారు.అదేవిధంగా 10వ తరగతి విద్యార్థిని మణి చందన కక్కర్ల , 9వ తరగతి విద్యార్థి చిగురు శ్రీరామ్ నాల్గవ బహుమతి సాధించగా, 4వ తరగతి విద్యార్థి అభిరామ్ భూక్య, 5వ తరగతి విద్యార్థి గుటోజు దేవాంశ్, 9వ తరగతి విద్యార్థిని పాతి సిరి ఐదవ బహుమతి సాధించారు.ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు మొత్తం 237 బహుమతులు సాధించగా, అందులో 143 గోల్డ్ మెడల్స్, 71 కన్సొలేషన్ ప్రైజులు 12 స్పెషల్ ప్రైజులు ఉన్నాయి. శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు లెనోవో లాప్టాప్ మరియు లెనోవో ట్యాబు భాహుకరించారు.విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ అమర్ నాథ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డి జి ఎం చేతన్,ఏ జి ఎం పద్మాకర్,కో ఆర్డినేటర్ తిరుమల్ రెడ్డి,డీన్ చిరంజీవి,సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్, ప్రైమరీ ఇంచార్జ్ స్రవంతి,ఐఎన్ టిఎస్ఓ ఇంచార్జ్ షరీఫ్,విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీస్ వారి హెచ్చరిక

## కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి




నారాయణఖేడ్ మార్చి 6 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ డివిజన్ లోని కంగ్టి, సిర్గాపూర్ పరిధి లో భూములు కొంటున్నవారికి హెచ్చరిక, కొంత మంది దళారులు కుమ్మక్కై రైతుల యొక్క పాస్ బుక్ ల పైన ఉన్న ఫోటో ను మార్ఫింగ్ చేసి అగ్రిమెంట్ చేసుకుని మోసం చేస్తున్నారు,ఎక్కడో దూరంగా ఉన్న అసలు భూమికి బదులు రోడ్ పక్కన ఉన్నది చూపించి రిజిస్ట్రేషన్ చేసి మోసం చేస్తున్నారు, కొంత మంది దళారులు అన్ని తానై తక్కువ రేట్ కు వస్తుంది అని చూపించి మొదట 25% అమౌంటు తీసుకొని అగ్రిమెంట్ చేసుకుని తీరా రిజిస్ట్రేషన్ సమయానికి కనిపించకుండా పోయి మోసం చేస్తున్నారు.కాబట్టి కొనేవారు ముందు భూమి గురించి గ్రామ, మండల, డివిజన్ ప్రజా ప్రతినిధుల ద్వారా గానీ , అధికారుల ద్వారా గానీ , రెవెన్యూ రికార్డ్స్ పరిశీలించి ప్రస్తుత మార్కెట్ రేట్ తెలుసుకొని కొనాలని హెచ్చరిస్తున్నాం. ఇట్లు: కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి

## 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని /పెద్దపల్లి మార్చి-06 నేటి శుభోదయ : 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.



శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో 99 రోజుల కార్యక్రమం అమలు పై నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ..... నూతనంగా గెలిచిన స్థానిక నాయకులకు ప్రజలలో మంచి పేరు సుస్థిరం చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, మార్చి 6 నుంచి మార్చి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కౌన్సిలర్ లకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్య సంబంధించి చేయాల్సిన పనులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేస్తామని, ఏ ఫైల్ తిరస్కరించిన స్పష్టమైన కారణం తెలియజేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. 99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గోన్నాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్ , పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్య ఇండ్లు ఇండ్ల స్థలాల పై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించాలి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.

ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు వెంటనే పంచాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల భూముల సమస్యలను వెంటనే తీర్చాలి.

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తరపున ముందు భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని డిమాండ్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మార్చి 6: భూ సమస్యలు, ఇండ్ల స్థలాలు, స్థానిక సమస్యలపై మాట్లాడుతున్న పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య.. నియోజకవర్గం లో ఉన్న భూ సమస్యలు, ఇండ్ల స్థలాల సమస్య లు, గ్రామాల్లాలో నెలకొన్న స్థానిక సమస్యలపై ఈ నెల 1 నుండి 20 వ తేది వరకు అన్ని గ్రామాలాల్లో సమస్యలు గుర్తించి గ్రామ సర్పంచ్, ఎం. ఆర్. ఓ, ఎం. డి.ఓ, ఆర్. డి. ఓ, గార్లకు వినతి పత్రాలు ఇచ్చి ధర్నా లు, రాస్తా రోకో లు నిర్వహించాలని ఆయన పిలుపు నిచ్చారు. గ్రామీణ పేదల జీవనోపాధిలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం - 2005 ను కొనసాగించాలని, విబి జి రామ్ జి - 2025 చట్టంలో రద్దు చేయాలని, ఉపాధి హామీ కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని, జాబ్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ జాబ్ కార్డు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, కూలీలకు చేసిన పనికి కూలీ డబ్బులు ఎన్ని వస్తున్నాయో తెలియజేయడానికి పె స్లిప్పులు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. సామెలు, డి. రాం చందర్, ఇ. నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ సుందర్, సి. ఏచ్. బుగ్గరాములు,పి. అంజయ్య, గోరెంకల నర్సింహా, పి. జగన్, టోన్ కార్యదర్శి సి ఏచ్. ఏల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నిర్వహించిన 99 రోజుల సన్నహగ కార్యక్రమంలో పాల్గొన్న

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





మంథని/పెద్దపల్లి,మార్చి - 06 నేటి శుభోదయ : 99 రోజుల కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా యంత్రంగం అన్ని ఏర్పాట్లు చేసి పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా







మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 99 రోజుల ప్రోగ్రాం సన్నాహక కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందని అన్నారు. ప్రతి అధికారికి నిర్దిష్టంగా బాధ్యతలు అప్పగించామన్నారు. సర్పంచ్, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు అవసరమైన శిక్షణ కార్యక్రమం నిర్వహించి 99 రోజుల కార్యక్రమంలో పూర్తిస్థాయిలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. 99 రోజుల కార్యక్రమం తర్వాత ప్రజలకు స్పష్టమైన మార్పు కనిపించే దిశగా పెద్దపల్లి జిల్లాలో కార్యాచరణ రూపొందించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధన దిశగా పెద్దపెల్లి జిల్లాలో అవసరమైన చర్యలు మంత్రి సూచనలు ఆదేశాల మేరకు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డి.వేణు, జే.అరుణ శ్రీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 15వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ ను ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు సమన్వయంతో చేపట్టాలి

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

రఘునాథపాలెం రైతువేదిక నందు మండల ప్రజాప్రతినిధులు, అధికారులకు 99 రోజుల కార్యక్రమం పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: గ్రామాలలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు మార్చి 6 నుంచి 15 వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. శుక్రవారం రఘునాథపాలెం రైతువేదిక నందు మండల సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, వివిధ శాఖల మండల అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన 99 రోజుల కార్యక్రమ అమలుపై నిర్వహించిన సన్నాహక



కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని అవగాహన కల్పించారు. అంతకుముందు రఘునాథపాలెం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చేపట్టిన పారిశుద్ధ్య పనులు, పరిసరాలలో చెత్త, పిచ్చిమొక్కల తొలగింపు పనులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు, ఫైల్స్ క్లియరింగ్, ఆన్ లైన్ దరఖాస్తులను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం బస్తీ దవాఖానను సందర్శించి ఓపీ, మందుల నిల్వలు, గర్భిణి మహిళలకు అందించే సేవల వివరాల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా కలిసి విజయవంతం చేయాలన్నారు. సర్పంచ్ లు, వార్డుమెంబర్ లు ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య సంబంధించి చేయాల్సిన పనులు పరిష్కరించాలని అన్నారు. గ్రామపరిధిలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, ఏ ఫైల్ తిరస్కరించిన స్పష్టమైన కారణం ఫిర్యాదుదారులకు తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. 99 రోజుల కార్యక్రమంలో చివరి వరకు ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 99 రోజుల కార్యాచరణను ప్రణాళిక ప్రకారం అమలు చేయాలని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అర్హులైన ప్రజల గడపకు చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు భవిష్యత్తు ప్రణాళిక సిద్ధం చేసుకునే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 99 రోజుల కార్యాచరణ ప్రోగ్రాం చేపట్టిందని అన్నారు. గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, ఆ నిధుల వినియోగం ఎలా జరుగుతుందో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మార్చి 6 నుంచి మార్చి 15 వరకు పారిశుద్ధ్య నిర్వహణ, ఫైల్స్ క్లీయరెన్స్ ప్రాధాన్యతగా కార్యక్రమాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. వార్డ్ మెంబర్ నుంచి సర్పంచ్, ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేస్తూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎక్కడ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలో ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పరిధిలో ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ 10 రోజులలో క్లియర్ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, గ్రామ సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో విజృంభించిన మద్యం సిండికేట్ మాఫియా

24/7 మద్యం అమ్మకాలు

బెల్ట్ షాపులకు అక్రమంగా తరలుతున్న మద్యం

ఎమ్మార్పీ పై 30 నుండి 50 రూపాయలు అధిక ధర విక్రయాలు

గ్రామాల్లో బెల్ట్ షాపు నిర్వాహకుల దందా

వారి రూటే సప'రేట్'

ఖమ్మం తో పాటు పరిసర ప్రాంతాల్లో కుటుంబ పరిశ్రమగా బెల్ట్ షాపులు

పట్టించుకోని ఖమ్మం ఎక్సైజ్ శాఖ అధికారులు

ఎక్సైజ్ అధికారులకు షరా 'మామూలే' అంటున్న ప్రజలు







ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో మద్యం సిండికేట్ మాఫియా యదేచ్ఛగా కొనసాగుతోంది. ఖమ్మం నగరంలో గల అనేక వైన్ షాపులు, పలు బార్ అండ్ రెస్టారెంట్లు, మద్యం మాల్స్ తో సిండికేట్ గా ఒప్పందం కుదుర్చుకొని మద్యాన్ని బ్లాక్ మార్కెట్లోకి తరలిస్తున్నారు. ఖమ్మం నగరానికి అతి సమీపంలో ఒక్కొక్క గ్రామానికి ఐదు కు పైగా బెల్ట్ షాపులు వెలిశాయి. ఆయా ప్రాంతాల్లో దాదాపు 400కు పైగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. అధిక రేట్లకు అమ్మకాలు జరుపుతూ అమాయక ప్రజల నుండి సొమ్మును ప్రత్యక్షంగా, పరోక్షంగా బెల్ట్ షాప్ నిర్వాహకులు, వైన్ షాప్ సిండికేట్ నిర్వాహకులు అక్రమంగా అధిక వసూళ్లకు పాల్పడుతూ దర్జాగా లాభాలు గడిస్తున్నారు. బెల్టు షాపు నిర్వాహకులకు ఒక్కొక్క కోటర్ కు రూ 30 నుండి 50 రూపాయల వరకు ఎంఆర్పి కంటే అదనంగా సిండికేట్ నిర్వాహకులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ బెల్ట్ షాప్ నిర్వాహకులు ఏమాత్రం మద్యం కొనుగోలు విషయంలో వెనక్కి తగ్గటం లేదు. సిండికేట్ అధిక ధరలను సాకుగా చూపుతూ బెల్ట్ షాపు నిర్వాహకులు కూడా ఖమ్మం నగరంలో పలు చోట్ల అధిక వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో ఆ ప్రాంత మద్యం ప్రియులు మద్యం సేవించాలంటే ఇబ్బంది పడుతున్నప్పటికీ గత్యంతరం లేని పరిస్థితుల్లో కోటర్ కు 70 రూపాయలకు పైగా అదనంగా వెచ్చించి, కొనుగోలు చేస్తున్నారు. కూలి నాలి చేసుకుని శ్రమ చేసిన కార్మిక సోదరులు సాయంకాలం





మద్యం అలవాటు ఉన్నవారు ఉపశమనం కోసం మద్యం సేవించాలంటే ఆ మద్యం ప్రియుల జేబుకు తూట్లు పడుతుంది. సిండికేట్ నిర్వాహకులు ఒక్కొక్క కోటరుకు అత్యధిక ధర వసూలు చేస్తుండటంతో, బెల్ట్ నిర్వాహకులు కృత్రిమ ధరను సృష్టించి, ఇష్టం వచ్చినట్లుగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వైన్ షాపు నిర్వాహకులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న సిండికేట్ల అదనపు దోపిడీ వ్యవహారం ఖమ్మం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో పాటు సిబ్బందికి తెలిసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు తెలిసి తెలియనట్లుగా వ్యవహరించటం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. ఖమ్మం నగరం తోపాటు ఖమ్మం రూరల్ మండల, రఘునాథ పాలెం, ఖమ్మం అర్బన్ పరిధిలోని పలు పంచాయితీల్లో 24 గంటలు మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్ అధికారులు పర్యవేక్షణ కరువైందని పలువురు విమర్శిస్తున్నారు. అతి తక్కువ సమయంలో జేబులు నింపుకునేందుకు వైన్ షాప్ నిర్వాహకులు వ్యవహరిస్తున్న దోపిడీ విధానంపై కనీసం చర్యలు తీసుకోకపోవడం పై ఖమ్మం ఎక్సైజ్ అధికారులపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. కూలీ నాలి చేసుకునే అమాయక మద్యం ప్రియులనుండి, అక్రమంగా దౌర్జన్యంగా వారి బలహీనతను ఆసరాగా తీసుకొని జేబులు నింపుకుంటున్న అటు వైన్ షాప్ సిండికేట్ నిర్వాహకులు గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వాహకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఖమ్మం లో వైన్ షాపుల సిండికేట్ దందా మాఫియాకు చరమగీతం పాడాలని మహిళలు, సామాజికవేత్తలు, విద్యావంతులు ఖమ్మం ఎక్సైజ్ శాఖ అధికారులను కోరుతున్నారు.

## పురపాలక శాఖ ఆదేశాలతో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఏర్పాటు







నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం (నేటిశుభోదయ)మార్చి 06.: ప్రభుత్వ ఆదేశల మేరకు మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ ఆదేశాల మేరకు భీంగల్ పట్టణంలో శుక్రవారం ప్రజాపాలన - ప్రగతి ప్రణళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఆరో వార్డులో చైర్ పర్సన్ బోదిరే నాగమణిస్వామి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల ఆరో తేదీ నుండి జూన్ 12 వ తేదీ వరకు 99రోజులు ప్రజాపాలన - ప్రగతి ప్రణళిక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.





99రోజుల్లో కార్యక్రమాల్లో భాగంగా పరిసరలు పరిశుభ్రంగా ఉంచడం మరియు ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళ పరిష్కరణ మరియు ఆరోగ్యం మరియు సంక్షేమం మరియు పిల్లల భద్రత మరియు రక్షణ మరియు డ్రగ్స్ నివారణ కార్యక్రమం మరియు రైతులు వ్యవసాయంపై అవగాహన మరియు సమస్యలపై పరిష్కారం మరియు విద్య యువతకు క్రీడలు. మహిళా సంఘాల ప్రోత్సాహం మరియు మహిళల కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం. పర్యావరణ రక్షణ వంటి కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందని చైర్ పర్సన్ తెలిపారు. అలాగే పట్టణంలో వివిధ వార్డులో నుండి ప్రత్యేక పారిశుధ్య భాగంగా మురికి కాలువల శుభ్రం చేయడం జరిగింది. మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లడం ఆయిల్ బాల్స్ వేయడం ఫాగింగ్ చేయడం వంటి కార్యక్రమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణళిక కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మహమ్మద్ షబ్బీర్, వైస్ చైర్ పర్సన్ సంటిలత నర్సయ్య, కమిషనర్ గోపు గంగాధర్, మెప్మా ఇన్చార్జ్ నందన్ రెడ్డి, కౌన్సిలర్లు పర్స కుశలత అనంతరావు, ఆరేపల్లి శ్రీజనాగేంద్రబాబు, సందీప్, నీలం రవి, సంగ్యా నాయక్, బోదిరే లావణ్య నర్సయ్య, మల్లెల అనుపమ ప్రసాద్, గున్నాల బాలలక్ష్మీ భగత్, మున్సిపల్ మేనేజర్ నరేందర్, మున్సిపల్ సిబ్బంది విద్యుత్ శాఖ ఏఈ, =ఔా ఎఈ మరియు ప్రజ ప్రతినిధులు వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఏఎంసీ చైర్మన్



ఏన్కూరు , నేటి శుభోదయ:: ఏన్కూర్ ప్రభుత్వం హాస్పిటల్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానికల నుంచి వచ్చిన



ఆరోపణ నేపథ్యంలో తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు సరైన వైద్య సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బంది కోరారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన సహించేది లేదని తెలిపారు. రోగులకు 24 గంటలు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## తెలంగాణ బీసీ రాష్ట్ర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొదిరె నాగమణి స్వామికి సన్మాన కార్యక్రమం ఏర్పటు



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం (నేటిశుభోదయ)మార్చి06.: తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించరు. భీంగల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌కు బీసీ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకులు దాసరి మూర్తి మాట్లాడుతు పట్టణ అభివృద్ధికి చైర్‌పర్సన్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని కొనియాడరు. చైర్‌పర్సన్ బొదిరె నాగమణి స్వామి మాట్లాడుతు ఈ సన్మానం తనకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని, ప్రజల సహకారంతో భీంగల్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు, పురస్తు లింబాద్రి, పిట్ల బాపురావు, శేఖర్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదికను విజయవంతం చేద్దాం



తిరుపతి మహి న్యూస్ మార్చి 6: తిరుపతి లోని నేషనల్ హైవే పక్కన తన్నపల్లి క్రాస్ అదిత్ గ్రాండ్ ఎదురుగా తాజ్ హోటల్ దగ్గర ఈ నెల 8న వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు తిరుపతి జిల్లా వన్నియకుల క్షత్రియ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని వన్నియకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ పరిచయ వేదిక కార్యక్రమ పోస్టర్ ను వన్నియకుల క్షత్రియ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వన్నియకుల క్షత్రియలు రానున్న రోజుల్లో ఐక్యంగా సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. వన్నియకుల క్షత్రియ లను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు వన్నియకుల క్షత్రియలు ఆత్మీయ సమ్మేళనం మరియు వధూవరుల వివాహ వేదికను నిర్వహిస్తున్నమన్నారు. అన్ని అంశాల్లో వన్నియకుల క్షత్రియలు ఏకం కావాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. వన్నియకుల క్షత్రియలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ నెల 8న నేషనల్ హైవే పక్కన తన్నపల్లి క్రాస్ అదిత్ గ్రాండ్ ఎదురుగా తాజ్ హోటల్ దగ్గర నిర్వహించే వన్నెకుల క్షత్రియ ఆత్మీయ సమ్మేళనంలోవన్నియకుల క్షత్రియలు సోదరులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంఘం యొక్క ఉద్దేశ్యము వన్నియకుల క్షత్రియలలో బాగా వెనకబడిన వారికి ఆర్థిక సహాయం, స్కాలర్షిప్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్మెంట్, సొంత వ్యాపారాలను ప్రారంభించాలని ఆసక్తి ఉన్న వ్యక్తులకు ఆర్థిక సహాయం, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా కృషి చేస్తామని తెలిపారు.

## నేడు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 22వ స్నాతకోత్సవం



తిరుపతి, మహి న్యూస్, మార్చి 6 : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లో నిర్వహించనున్న 22వ స్నాతకోత్సవ ఏర్పాట్లపై విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమ వెన్నం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. ఉష మరియు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె. అనురాధ విలేకరుల సమావేశం నిర్వహించారు.

### స్నాతకోత్సవ విశేషాలు

ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ.. శనివారం ఉదయం 10 గంటలకు ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ప్రారంభమయ్యే ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, డీఆర్డీఓ శాస్త్రవేత్త శశికళ సిన్హా స్నాతకోత్సవ ప్రసంగం చేస్తారని వివరించారు.

### పతకాలు - డిగ్రీల ప్రధానం

రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్. ఉష మాట్లాడుతూ.. వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బంగారు పతకాలు మరియు నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. వర్సిటీ ప్రతిష్టను చాటిచెప్పేలా ఈ వేడుకను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

### పరీక్షల విభాగం ఏర్పాట్లు

డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె. అనురాధ మాట్లాడుతూ.. విద్యార్థినులకు ఒరిజినల్ డిగ్రీ పట్టాల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేశామని, సకాలంలో సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు.

## దివ్వెల మాధురి, తనూజలపై చట్టపరమైన చర్యలకు పోలీసులకు ఫిర్యాదు





తిరుమల ,మహి న్యూస్,మార్చి 6 : దివ్వెల మాధురి, తనూజ అనే ఇద్దరు వ్యక్తులు నిన్న తిరుమలలో బర్త్ డే వేడుకలు చేసుకున్నట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. తిరుమలలో ఇలాంటి వేడుకలు చేసుకోవడం పూర్తిగా నిషేధించడం జరిగింది. ఆమె ఆ వీడియో చిత్రీకరించి సోషియల్ మీడియాలో పోస్ట్ చేయడం సరైన పద్ధతి కాదు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే టీటీడీ విజిలెన్స్ పోలీసులుకు ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు సదరు ఘటనపై విచారణ చేస్తున్నారు.

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు



తిరుచానూరు,మహి న్యూస్, మార్చి 6: తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత శుక్రవారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ వద్దకు చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కవిత ముందుగా ధ్వజస్తంభానికి మొక్కులు తీర్చుకున్న అనంతరం అమ్మవారి మూల మూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ వేద ఆశీర్వచన మండపంలో అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం అందజేయగ. ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.

## ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి సిపిఎం డిమాండ్......

**యోగిమల్లవరం చెరువును కాపాడండి......**

**తిరుపతి రూరల్ మండలం యోగిమల్లవరం చెరువు ఆక్రమణపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ అధికారికి వినతి.**



తిరుపతి రూరల్,మహి న్యూస్, మార్చి 6 : తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం పరిధిలోని యోగిమల్లవరం చెరువు సర్వే నెంబర్ 1/1/2 లో జరుగుతున్న భారీ ఆక్రమణలను వెంటనే నిలిపివేయాలని, అక్రమంగా నిర్మించిన ఇళ్లను తొలగించాలని సీపీఎం పార్టీ తరఫున తిరుపతి రెవెన్యూ డివిజన్ అధికారి దృష్టికి సిపిఎం జిల్లా నాయకులు ఎస్ జయచంద్ర, జి.బాలసుబ్రహ్మణ్యం, టి మునిశేఖర్ తీసుకెళ్లారు.

### సీపీఎం నాయకులు

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ సర్వే నంబర్లోని చెరువు భూమిని కొందరు దుర్మార్గులు ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు చేపట్టారని, ఇది చట్టవిరుద్ధమే కాకుండా స్థానిక ప్రజలకు తీవ్ర అన్యాయం అని పేర్కొన్నారు. ఈ ఆక్రమణల వల్ల చెరువు పూడిపోయి, వర్షాకాలంలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోవడమే కాకుండా, పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఈ అక్రమ నిర్మాణాలు చేసిన వారికి విద్యుత్ శాఖ అధికారులు కరెంటు మీటర్లు మంజూరు చేసి, అక్రమణకు పరోక్షంగా ప్రోత్సాహం అందించారని ఆరోపించారు. సదరు అధికారులపై కూడా తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. స్థానిక ప్రజలు, ముఖ్యంగా రైతులు చెరువు కోల్పోవడం వల్ల తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, చెరువు సర్వే నంబర్ పునరుద్ధరించాలని సీపీఎం పార్టీ డిమాండ్ చేస్తోంది.... లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం ఆందోళన నిర్వహిస్తానని సిపిఎం పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది....

## ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి: మార్చి 10న 'చలో ఢిల్లీ'



తిరుపతి, మహి న్యూస్ , మార్చి 6: ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న టెట్ పరీక్ష నుండి మినహాయింపునిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10వ తేదీన 'చలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకట ముని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ మరియు కరపత్రాలను తిరుచానూరులో విడుదల చేశారు.

### సీనియర్ ఉపాధ్యాయుల ఇబ్బందులు

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకట ముని మాట్లాడుతూ.. 30 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు ఇప్పుడు టెట్ పరీక్ష రాయమనడం వారిని ఇబ్బందులకు గురిచేయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఉపాధ్యాయులకు ఈ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### జంతర్ మంతర్ వద్ద ధర్నా

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఈ నెల 10వ తేదీన నిర్వహించే ధర్నాలో ఉపాధ్యాయులు, మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం ఈ పోరాటం అనివార్యమని పేర్కొన్నారు.

### పాల్గొన్న ప్రతినిధులు

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి వాసుకి, తిరుపతి రూరల్ మండలం సహాధ్యక్షులు హిమాచలం, కార్యదర్శి వెంకటరత్నం, ఉపాధ్యాయులు తేజవతి, నాగరాజు, హిమబిందు, కృష్ణవేణి, సంపూర్ణమ్మ, భవాని, సునీల్ కుమార్, కృష్ణమూర్తి, ప్రభావతి, నిర్మల, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర భాధ్యతల స్వీకారం



తిరుమల ,మహి న్యూస్ మార్చి 6 : ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ఆలయంలో శుక్రవారం ఉదయం 7.34 గంటలకు టీటీడీ ఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం ముందు ఈవో మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. శ్రీవారి భక్తులకు సాటి భక్తుడిగా సేవ చేస్తానని చెప్పారు.



భక్తుల నుండి చాలా సలహాలు సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో భక్తులకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

## మార్చి నెల 7 వ తేది డీవీఎంసీ సమావేశం

**ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం,**




చిత్తూరు, మహి న్యూస్, మార్చి 6: పౌర హక్కుల రక్షణ చట్టం అమలుపై శని వారం జిల్లా నిఘా పర్యవేక్షణ కమిటీ(డీవీ ఎంసీ) సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్సీ సంక్షేమ, సాధికారత జిల్లా ఇన్చార్జి అధికారి రబ్బానీబాషా శుక్రవారం ప్రకటనలో పేర్కొ న్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టరేట్లోని సమావేశ మంది రంలో నిర్వహించే ఈ సమావేశానికి డీవీ ఎంసీ సభ్యులందరూ హాజరు కావాలని తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలను అత్యంత పగడ్బందీగా నిర్వహించాలి....

చిత్తూరు, మహి న్యూస్, మార్చి 6: పదవ తరగతి పరీక్షలను అత్యంత పగడ్బందీగా నిర్వహించాలి అని అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడిల్ పేర్కొన్నారు. శుక్రవారం జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మార్చి నెల 16 తేదీ నుండి నిర్వహించే ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పదో తరగతి పరీక్షల సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు అమలులో భాగంగా ఆయా పాఠశాల హెడ్మాస్టర్ లతో, డిప్యూటీ తాసిల్దార్లతో, ఎంఈఓ లతో, సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కడప ఆర్ జి డి శ్యాముల్, డీఈవో రాజేంద్రప్రసాద్, డిప్యూటీ ఐజూ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నాపత్రాలను పరీక్ష కేంద్రాలకు చేరవేయడంలో, విద్యార్థులు రాసిన ఆన్సర్ పత్రాలను స్ట్రాంగ్ రూములకు చేరవేయడంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన పోలీసు శాఖ వారు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి చిన్న తప్పును సహించనని, కాపీయింగ్ జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆర్జెడిశ్యాముల్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు విద్యార్థి జీవితంలో చాలా కీలక పాత్రపోషిస్తాయని, వీటిని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్ర ప్రసాద్ పదవ తరగతి పరీక్షలపై వివిధ అంశాలను అసిస్టెంట్ కలెక్టర్లకు వివరించారు. జిల్లాలో 129 కేంద్రాలలో 23095 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు. 12105 మంది అబ్బాయిలు 10990 మంది అమ్మాయిలు పరీక్షకు హాజరు అవ్వబోతున్నారన్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

చిత్తూరు, మహి న్యూస్, మార్చి 6: మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నియోజకవర్గ స్థాయిలో ఘనంగా నిర్వహించాలని సూచించారు. మహిళా సాధికారత భావనకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో డీఆర్డీఏ, మెప్మా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే పోలీసు శాఖలోని మహిళా విభాగాన్ని కూడా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ముందస్తు ప్రణాళిక సమావేశాలు నిర్వహించి, ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఇటీవల ఆమోదం పొందిన 10 వన్ స్టాప్ సెంటర్లను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నందున, వాటిని వర్చువల్ ద్వారా వీక్షించేలా సరైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మహిళల కోసం అందుబాటులో ఉన్న 112 టోల్ ఫ్రీ సేవలు, వన్ స్టాప్ సెంటర్ సేవలు, డీవీ సెల్, ప్రసూతి సేవలు వంటి అంశాలపై జిల్లా కేంద్రాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ శుక్రవారం పై ప్రకటనలో తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**చిత్తూరు డి ఆర్ డి ఏ పి డి శ్రీదేవి.**




చిత్తూరు, మహి న్యూస్, మార్చి 6: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని చిత్తూర్ డి ఆర్ డి ఏ పి డి శ్రీదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా సమాఖ్య కార్యాలయంలో మహిళా దినోత్సవం ముందస్తు వేడుకల్లో భాగంగా జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అముద ఆధ్వర్యంలో సంఘ సభ్యులకు పలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీ శక్తి ముందు ఏ శక్తి పనిచేయదన్న విషయాన్ని ప్రతి ఒక్క మహిళా గుర్తించి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కావాలన్నారు. నేడు మహిళలు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తూ అనేకమంది స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కుటుంబంలో మహిళ సమర్థవంతంగా తన బాధ్యతను నెరవేరిస్తే ఆ కుటుంబ జీవన ప్రమాణం సాఫీగా సాగుతున్న విషయాన్ని ప్రతి ఒక్క మహిళ గుర్తించాలన్నారు. నేడు పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుంది అన్న విషయాన్ని ప్రతి మహిళ గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. విద్య సామాజిక రంగాలపై కూడా మహిళలు చురుకైన పాత్ర పోషించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా లోకానికి పిడి ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం లు రవికుమార్, మంజుల, డిపిఎంలు సుబ్బారెడ్డి మధు, హేమ, పలువురు సంఘ సభ్యులు జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## 10న జన్ సున్ వాయ్

గుంటూరు, మహి న్యూస్, మార్చి 6 : జన్ సున్ వాయ్ (పబ్లిక్ హియరింగ్) కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పూర్వ గుంటూరు జిల్లా పరిధికి సంబంధించి దీనిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జన్ సున్ వాయ్ ను 10వ తేదీ ఉదయం 10 గంటల నుండి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ అధ్యక్షతన కార్యక్రమం జరుగుతుందని, ప్రజల నుండి వినతులు, పెండింగ్ అంశాలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## రేషన్ షాప్ లను ఆకస్మిక తనిఖీ చేసిన

**- తహసీల్దార్ డి. అమరేశ్వరి.**




రైల్వే కోడూరు/పెనగాలూరు. మహిన్యూస్. మార్చి:6: , రైల్వే కోడూరు నియోజకవర్గం, పెనగాలూరు మండల తహసీల్దార్ డి. అమరేశ్వరి శుక్రవారం మూగవారిపల్లి, కట్టావారిపల్లి, కొండూరు పంచాయతీ లో ఉన్న 17,18,19,23, 24, రేషన్ షాప్ లను ఆకస్మిక తనిఖీ చేసేరు. ప్రజలకు రేషన్ షాప్ డీలర్లు రేషన్ బియ్యన్ని తూకంలో తక్కువ చేసి ఇస్తున్నారా లేదా కరెక్ట్ తూకం వేసి ఇస్తున్నారా అని తనిఖీ చేసేరు. గ్రామ ప్రజలు రేషన్ బియ్యం మరియు అదనపు సరుకులుని అందరు తీసుకోని వెళ్తున్నారా లేదా కొంతమంది మాత్రమే తీసుకోని వెళ్తున్నారా అని ప్రజలను విచారించిన అనంతరం రేషన్ షాప్ రిజిస్టర్ లను తనిఖీ చేసేరు. పెనగాలూరు తహసీల్దార్ డి. అమరేశ్వరి మాట్లాడుతు.... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ బియ్యం మరియు ఇతర సరుకులు ప్రజలకు తప్పనిసరిగా ఇవ్వాలని, రేషన్ బియ్యం తూకంలో తక్కువ రాకూడదని ఆలా వచ్చిన, ప్రజలు నాకు రేషన్ షాప్ లో అవినీతి జరుగుతుందని నాకు ప్రజలు నుండి పిర్యాదు ఇచ్చిన, క్షమించే ప్రసక్తి లేదని హెచ్చరించారు.




## మంగంపేట కాలుష్యంపై సీపీఐ పోరు

**రోడ్డు పై చీపుర్లతో నిరసన**



ఓబులవారిపల్లి/కడప. మహిన్యూస్. మార్చి:6: ఓబులవారిపల్లి మండలం ?మంగంపేట బేరైటీస్ గనుల నుండి వెలువడుతున్న విపరీతమైన దుమ్ము, ధూళి వల్ల ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం బొమ్మవరం క్రాస్ రోడ్డు వద్ద మండల కార్యదర్శి నాగమ్మ ఆధ్వర్యంలో కార్యకర్తలు చీపుర్లతో రోడ్డు ఊడుస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ.. రోజుకు సుమారు 300 టిప్పర్ల ద్వారా 10,000 మెట్రిక్ టన్నుల ముగ్గురాయి రవాణా అవుతోందని, దీనివల్ల గ్రామాల్లో గాలి కాలుష్యం పెరిగి ప్రజలు టీబీ, ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొల్యూషన్ అధికారులు కంపెనీల నుండి ముడుపులు తీసుకుని ప్రజల ఆరోగ్యాన్నిగాలికొదిలేశారని ఆరోపించారు. వెంటనే రోడ్లపై నీళ్లు చల్లాలని, కాలుష్యాన్ని అరికట్టాలని, లేనిపక్షంలో జాతీయ రహదారిని దిగ్బంధిస్తామని హెచ్చరించారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను తనిఖీ చేసిన ఫుడ్ కమిషనర్



రామపురం /కడప. మహిన్యూస్. మార్చి.:6 : రామపురం మండలంలోని ఏపీ ఎస్డబ్ల్యూఆర్ఎస్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను తనిఖీ చేసిన ఫుడ్ కమిషనర్ రామపురం మండలంలోని ఏపీ ఎస్డబ్ల్యూఆర్ఎస్ ఆంధ్రప్రదేశ్ , సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలనుకేజీబీవీ కేజీబీవీ పాఠశాలలను రాష్ట్ర ఫుడ్ కమిషనర్ శుక్రవారం సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించిన ఆయన, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. అనంతరం ఆయన రామపురం నుండి రాయచోటి వైపునకు బయలుదేరారు. ప్రభుత్వ పాఠశాలల్లో భోజన వసతులపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు., కేజీబీవీ కేజీబీవీపాఠశాలలను రాష్ట్ర ఫుడ్ కమిషనర్ శుక్రవారం సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించిన ఆయన, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. అనంతరం ఆయన రామపురం నుండి రాయచోటి వైపునకు బయలుదేరారు. ప్రభుత్వ పాఠశాలల్లో భోజన వసతులపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## అక్రమ మైనింగ్‌ను కట్టడి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**



కర్నూలు, మహి న్యూస్, మార్చి 06: జిల్లాలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలను పూర్తిగా అరికట్టడంతో పాటు మైనింగ్‌కు సంబంధించిన అనుమతులను నిబంధనల ప్రకారం మంజూరు చేయాలని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖకు సంబంధించిన అంశాలపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రెవెన్యూ, మైనింగ్, అటవీ, పోలీస్ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...సహజ వనరులను సంరక్షించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, అక్రమంగా మైనింగ్ నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లయితే వెంటనే గుర్తించి అడ్డుకోవాలని, ఇందుకు రెవెన్యూ, మైనింగ్, అటవీ మరియు పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మైనింగ్ అనుమతుల మంజూరు ప్రక్రియలో పారదర్శకత, వేగం ఉండాలని, నిబంధనలకు అనుగుణంగా అర్హులైన వారికి అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ జి. వెంకటేశ్వర్లు, అటవీ శాఖ అధికారి తేజస్వీ, తహశీల్దార్ వెంకట లక్ష్మి, ఉసేన్ సాహెబ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దాసరోజు ఉపేంద్రమ్మ కు ఘన సన్మానం





ఖమ్మం, నేటి శుభోదయ ::: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హైదరాబాద్ చేనేత భవన్ లో ప్రిన్సిపల్ అండ్ సెక్రటరీ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ అండ్ క్రాఫ్స్ శైలజ రామయ్య చే శిల్ప కళా ప్రదర్శన లో ప్రతిభ కనబరిచిన ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం ఎం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన ట్రైనర్, మాస్టర్ దాసరోజు ఉపేంద్రమ్మ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపేంద్రమ్మ మాట్లాడుతూ శిల్ప కళా ప్రదర్శన లో డిజైన్, రానున్న తరానికి నచ్చేలా అనేక వైరటీలతో హస్త కళలకు రూపం ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ జిఎం గాయత్రి, టిజి టెస్కో ఏడి సి హెచ్ మాధవి, జెడి బెల్లం ఇందుమతి, డిడి నాగలత తదితరులు పాల్గొన్నారు.

## దేగాం పీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### ఏఎన్ఎం కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 06 నేటి శుభోదయ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ,ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.ఆలూరు మండలం దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రిసెప్షన్ సెంటర్,ఇన్ పేషంట్,ల్యాబ్,డిస్పెన్సరీ,ఫార్మసీ,ఇమ్యూనైజేషన్ రూమ్ తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు,సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు.తనిఖీ సమయంలో డ్యూటీ డాక్టర్ రక్షిత అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.రౌండ్ ది క్లాక్ పీ.హెచ్.సీలో వైద్యులు లేకపోతే ఎలా అని సిబ్బందిని నిలదీశారు.రిజిస్టర్ లు సక్రమంగా నిర్వహించకుండా,సరైన వివరాలు అందించని ఏఎన్ఎం పద్మలత తీరును తప్పుబడుతూ,షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఎంహెచ్ఓ ను ఆదేశించారు.పేషంట్ల వివరాలతో కూడిన రిజిస్టర్ పరిశీలించి,వారికి అందించిన ఔషధాలను గమనించారు.ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు,స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డిస్పెన్సరీలో నిలువ ఉన్న ఔషధాల గడువు తేదీ,వాటి నాణ్యతను పరిశీలించారు.అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు.ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో విధులు నిర్వహించాలని సూచించారు.వైద్యులు,సిబ్బంది విధుల్లో అందుబాటులో ఉంటూ,మెరుగైన వైద్య సేవలు అందించాలని,విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు.



## రాజేంద్రనగర్ కోత్వాల్ గూడ లో ఎకో పార్కును ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



రాజేంద్రనగర్, మార్చి 06(నేటి శుభోదయ):హైదరాబాద్ నగరాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నా శక్తివంచన కృషి చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కొత్వాల్ గూడలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం ఎకో పార్కును ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసంమే పనిచేస్తుందని తెలిపారు.బిఆర్ఎస్ బిజెపి పార్టీలు పనిగట్టుకుని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను అడ్డుకొనే కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు.శంషాబాద్ ప్రాంతం ప్రపంచంలోని అభివృద్ధిని చెందిన నగరాలతో పోటీపడి స్థాయికి అభివృద్ధి జరుగుతుందని జోష్యం చెప్పారు. గుజరాత్ లోని సబర్మతి నదికి తీసుకొని విధంగా తెలంగాణలోని మూసినిదిని అభివృద్ధి చేసేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుంటే కొందరు దుష్టశక్తులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్,గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్,క్యాతం అశోక్ యాదవ్,అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు





## 14 సంవత్సరాల బాలికలు అందరికీ హెచ్ పి వి టీకా ఇప్పించాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 06 నేటి శుభోదయ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మార్చి 8న మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి యందు 14 సంవత్సరముల బాలికలందరికి సర్వైకల్ క్యాన్సర్ నివారణకై హెచ్ పి వి టీకాలు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు.హెచ్ పి వి అనేది హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ఇది పునరుత్పత్తి మార్గం యొక్క సాధారణ సంక్రమణ అని అంటారు.గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నకు ప్రధాన కారణం ఈ హెచ్ పి వి వైరస్ అవుతున్నది.దేశవ్యాప్తంగా గౌరవ ప్రధాని మోడీ చేతుల మీదుగా ఫిబ్రవరి 28 రోజున ఇది ప్రారంభించడం జరిగింది.అదేవిధంగా రాష్ట్రంలో కూడా అదే రోజు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేత ప్రారంభిశీచడం జరిగిందన్నారు.భారతదేశ మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తర్వాత రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్ సర్వైకల్ క్యాన్సర్ అయినందున దీనిని అరికట్టడానికి హెచ్ పి వి టీకాలు వేయడం జరుగుచున్నది.హెచ్పీవీ టీకాలు వేయడం,క్రమం తప్పకుండా స్క్రీనింగ్ చేయడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్ కొత్త కేసులను,మరణాలను తగ్గించవచ్చు అన్నారు.జిల్లాలో 14 సంవత్సరాల వయస్సున్న బాలికలు మొత్తం 12363 ఉన్నారని వీరందరికీ మొదటగా మార్చి 8 నాడు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి,సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఇవ్వడం జరుగుతుందని తరువాత అన్ని పీహెచ్సీలలో ప్రారంభమవుతుందన్నారు.కావున జిల్లా ప్రజలందరూ ఇది కొత్త వ్యాక్సిన్ కాదని ఇది 2006 సంవత్సరం నుండి ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు.అదేవిధంగా హెచ్ పి వి వ్యాక్సిన్ గార్డసిల్-4 చాలా ఖరీదైందని సుమారు ఐదు వేల నుండి ఆరు వేయిల రూపాయలు విలువ చేసే హెచ్ పి వి వ్యాక్సిన్ ను ప్రభుత్వ హాయంలో అర్హులైన 14 సంవత్సరాల అమ్మాయిలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.కావున జిల్లా ప్రజలు సంతానం కలగదని,గర్భస్రావాలు అవుతాయని,పుట్టుకతో వచ్చే లోపాలకు కారణమవుతుందని,లాంటి ఎటువంటి అపోహలకు గురీ కావద్దని,ఇది చాలా సురక్షితమైన టీకా అని అర్హులైన 14 సంవత్సరాల అమ్మాయిల అందరికీ అంటే 7మార్చి 2011 నుండి 8 మార్చి 2012 మధ్యలో పుట్టిన అమ్మాయిలకు ఇప్పించాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ అశోక్,పాలన అధికారి సుమంత్ కుమార్, డి హెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రగతి ప్రణాళిక అమలులో ఉమ్మడి జిల్లాను ముందంజలో నిలుపుదాం

### జిల్లా ఇంచార్జి మంత్రి ధనసురి అనసూయ సీతక్క

### 99 రోజుల ప్రణాళిక అమలుపై సన్నాహక సమావేశం

### అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి

### పాల్గొన్న ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతిరెడ్డి

### ప్రగతి ప్రణాళిక అమలు కార్యాచరణను వెల్లడించిన కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 06 నేటి శుభోదయ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక అమలులో నిజామాబాద్,కామారెడ్డిలతో కూడిన ఉమ్మడి జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర గ్రామీణాభివృద్ధి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసురి అనసూయ సూచించారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక అమలుపై



నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం ఉమ్మడి జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు.జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా విచ్చేసి,ఉమ్మడి జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేయగా,ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి,మహమ్మద్ షబ్బీర్ అలీ,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఇలా త్రిపాఠి,ఆశిష్ సంగ్వాన్ లు ప్రగతి ప్రణాళిక అమలుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళిక గురించి ఆయా శాఖలు,అంశాల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఇంచార్జి మంత్రి దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ..పల్లెలు,పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు వీలుగా ప్రభుత్వం ఆయా శాఖల వారీగా పరిసరాల పరిశుభ్రత.ప్రభుత్వ ఆఫీసుల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్,ఆరోగ్యం,అరైవ్..అలైవ్,సంక్షేమం,పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట,రైతు సంక్షేమం..వ్యవసాయం,విద్య,యువత.. క్రీడలు,మహిళలు,పర్యావరణం అంశాలలో నిర్దేశిత లక్ష్యం మేరకు ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా విజయవంతం అయ్యేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధులుగా ఉద్యోగులు ప్రగతి ప్రణాళిక అమలులో క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ,ప్రజలకు జవాబుదారీగా పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ ప్రణాళిక అమలు ద్వారా రానున్న మూడు నెలల



వ్యవధిలో ప్రజారోగ్యం,విద్య,వైద్యం,అంగన్వాడీల నిర్వహణ,స్త్రీ శిశు సంక్షేమం,పారిశుధ్యం తదితర అంశాలలో స్పష్టమైన మార్పు కనిపించేలా అంకిత భావంతో పని చేయాలని సూచించారు.ముఖ్యంగా గ్రామాలలో బాల్య వివాహాలు వంటి సామాజిక రుగ్మతలను దూరం చేసేందుకు,డ్రగ్స్,కల్తీకల్లు,మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని,వాటి నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఇంచార్జి మంత్రి ఆదేశించారు.అంగన్వాడి,గ్రామ పంచాయతీ,మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించాలని,తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు.మహాలక్ష్మి,ఇందిరమ్మ ఇళ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలపై గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అన్ని వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆదర్శ పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకెళ్లడమే లక్ష్యంగా,అధికారులు సమన్వయంతో పని చేసి ఈ 'ప్రగతి ప్రణాళిక'ను విజయవంతం చేయాలని మంత్రి ధనసురి అనసూయ అధికారులను కార్యోన్ముఖులను చేశారు.ఈ కార్యక్రమం పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ను వినియోగించాలని ఉమ్మడి జిల్లా అధికారులకు సూచించారు. ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి,షబ్బీర్ అలీ మాట్లాడుతూ..ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని అన్నారు.విద్య,వైద్యం,వ్యవసాయ రంగాలతో కూడిన అంశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అవగాహన పెంపొందించాలని సూచించారు.అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేయిస్తూ,రోడ్ల మరమ్మతులు,రెవెన్యూ సంబంధిత అంశాల అనుమతుల జారీ వంటి వాటిపై దృష్టిని కేంద్రీకరించాలని అధికారులను కోరారు.వేసవిలో ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.కేంద్రం ద్వారా సమకూరే నిధులతో చేపట్టాల్సి ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయించేలా చొరవ చూపాలని,తద్వారా నిధులు మురిగిపోకుండా,వెనక్కి మళ్లిపోకుండా పూర్తి స్థాయిలో సద్వినియోగం అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో నిజామాబాద్ నగర మేయర్ కే.ఉమారాణి, నూడా చైర్మన్ కేశ వేణు,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య,కామారెడ్డి ఎస్.పీ రాజేష్ చంద్ర,నిజామాబాద్ అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్,దిలీప్ కుమార్,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,డీఎఫ్ఓ లు వికాస్ మీనా,నిఖిత,ఏసీపీ చైతన్య రెడ్డి,ఉమ్మడి జిల్లాకు చెందిన అన్ని శాఖల అధికారులు,మున్సిపల్ చైర్ పర్సన్ లు,తదితరులు పాల్గొన్నారు.దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ముగ్గురు దివ్యాంగులకు మంత్రి సీతక్క చేతుల మీదుగా ల్యాప్ టాప్ లు అందజేశారు.

### మినీ సరస్ ఫెయిర్ - 2026 ను ప్రారంభించిన మంత్రి సీతక్క



జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,సెర్ప్,నాబార్డు ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ సరస్ ఫెయిర్ - 2026 ను ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,ఎమ్మెల్యే భూపతిరెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠిలతో కలిసి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసురి అనసూయ సీతక్క లాంచనంగా ప్రారంభించారు.గ్రామీణ,పట్టణ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన,విక్రయ స్టాళ్లను తిలకించారు.మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.మహిళా ప్రగతి-తెలంగాణ ఉన్నతి అనే నినాదానికి కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల ఆర్థిక అభ్యున్నతికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.ఇందులో భాగంగానే వడ్డీ లేని రుణాల పంపిణీ,ఉచిత ప్రమాద బీమా,లోన్ బీమా,ఆర్టీసీలో అద్దె బస్సులు,పెట్రోల్ బంకులు,సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు.వచ్చే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల కోసం తమ ప్రభుత్వం మరిన్ని కొత్త పథకాలను ప్రవేశపెట్టనుందని మంత్రి వెల్లడించారు.మహిళలు ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజిరెడ్డి,డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు వినాయక నగర్ లోని విజయలక్ష్మి గార్డెన్స్ లో నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సాధికారత కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు.నిజామాబాద్ పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి ధనసూరి అనసూయ సీతక్కకు ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఇతర జిల్లా అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

# కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది. రేవంత్ రెడ్డి జేజెమ్మ దిగి వచ్చినా మళ్లీ గెలవదు..

### ఇందూరు సభలో ఈటల రాజేందర్.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 06 నేటి శుభోదయ : నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో గెలిచిన కార్పొరేటర్లు,కౌన్సిలర్లకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానసభకు ముఖ్య అతిథిగా హాజరై గెలిచినవారిని ఎంపీ అరవింద్ తో కలిసి సన్మానించిన మల్కాజ్గిరి ఎంపీ,భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్.ఈటల రాజేందర్ మాట్లాడుతూ..అరవింద్ తండ్రి డి.శ్రీనివాస్ ని మేము శీనన్న అనిపిలుచుకునేవాళ్ళం.శీనన్న మంచి మానవతా వాది.నేను కొత్తగా ఎమ్మెల్యే అయినప్పుడు ఆయన మంత్రిగా ఉన్నారు.నన్ను ఎంతో ప్రోత్సహించారు.నా ఎదుగుదలలో ఆయన పాత్ర కూడా ఉంది.తెలంగాణ ఉద్యమ సమయంలో మహాభారతంలో ధర్మరాజు లాంటి పాత్రను పోషించి అందరిని మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావడానికి కీలక పాత్ర పోషించిన వారు శీనన్న.నేను ఆర్థిక మంత్రిగా మొదటి బడ్జెట్ ప్రవేశపెట్టిన నాడు ప్రతిపక్షంలో ఉండి విమర్శించాల్సిన నాయకుడు కూడా హుందాగా నన్ను అభినందించారు.రాజకీయాల్లో సీనియర్లు జూనియర్లు అని చర్చ



జరుగుతుంది ఒక పార్టీలో ఎన్ని సంవత్సరాలు ఉన్నారు అని కాదు రాజకీయాల్లో ఎన్ని సంవత్సరాలు ఉన్నారని దాన్ని బట్టి సీనియారిటీ ఉంటుంది.ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ బాసులు.తొలికోడి కూసినట్టు తెలంగాణ రాజకీయాల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు తొలి నిర్ణయం తీసుకుంటారు.తెలంగాణ ఉద్యమంలో సైతం తొలి జెడ్పీ చైర్మన్ గెలిచింది ఇక్కడే.ఈ జిల్లాల ప్రజలు డబ్బులకు లొంగే వారు కాదు.వీరిని మాయచేసుడు కష్టం.మొత్తం తెలంగాణలో మొదట ఇరిగేషన్ ప్రాజెక్టు వచ్చి వ్యవసాయం ఈ జిల్లా వారేచేశారు.రైతు జిల్లా ఇందూరు జిల్లా.ఇందూరులో ఈ దఫా సీట్లు ఎక్కువ గెలిచింది బీజేపీనే.రేపు ఎంపీటీసీ,జడ్పీటీసీ కూడా గెలవబోతున్నారు.ఒక్కటే బాధ.. ఎన్నికల్లో డబ్బుల ప్రభావం పెరిగింది.ఇది పోవాలంటే బీజేపీని మరింత బలంగా చెయ్యాలి.నాయకులు,కార్యకర్తలను బలంగా చెయ్యాలి.అలా చేస్తే డబ్బులు అవసరం ఉండదు.కమిట్మెంట్ తో కార్యకర్తలు పనిచేస్తేనే గెలుపు సాధ్యం అవుతుంది.గెలుపే గీటురాయి అని మర్చిపోవద్దు.బీజేపీకి ఓ సిద్ధాంతం ఉంది,కార్యకర్తలు ఉన్నారు మనదేమీ జంగమయ్యల పార్టీ కాదు అని మర్చిపోవద్దు.యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధారణంగా అధికార పార్టీ గెలుస్తుంది.. కానీ ఈనాడు కాంగ్రెస్ కి ఆ స్థాయిలో విజయం రాలేదు.సందర్భం వచ్చినప్పుడు కర్రుగాల్చి వాత పెట్టాలి.. కేసీఆర్ కంటే ఎక్కువ లోతులో బొంద పెట్టాలని ప్రజలు భావిస్తున్నారు.రాబోయే కాలం భారతీయ జనతా పార్టీది.నరేంద్ర మోడీని పార్టీలకు అతీతంగా దేశ ప్రజలంతా అభిమానిస్తున్నారు.దేశ ప్రజలు కులాలు మతాలు ప్రాంతాలకు అతీతంగా 'మా ప్రధాని' అనుకునే అరుదైన గౌరవం ఒక్క నరేంద్ర మోడీకి మాత్రమే దక్కింది.సుపరిపాలన అందిస్తున్నారు.గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు.మా వెలుగులో మీరు మీ వెలుగులో మేము గెలిస్తేనే పార్టీకి భవిష్యత్తు ఉంటుంది.ఏ విశ్వాసంతో ప్రజలు మనల్ని గెలిపించారో ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి.ఒకసారి నచ్చితే ప్రజలు మనలను వదులుకోరు.రేవంత్ రెడ్డి సర్కారు పెనంపై నుంచి పొయ్యిలో పడ్డట్టు ఉంది.ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి..ఒడ్డు ఎక్కేదాక ఓడ మల్లన్న ఎక్కాక బోడ మల్లన్న అన్నట్లు వ్యవహరిస్తున్నారు.నిరుద్యోగ భృతి లేదు కొత్త పెన్షన్ ఇవ్వలేదు.. ఇచ్చిన హామీల అమలు లేదు.కాంట్రాక్టు పనులు చేసిన వారు బిల్లులు రావాలంటే 12% లంచాలు ఇవ్వనిది రావడం లేదు.కాంగ్రెస్ పార్టీ పని అయిపోయింది.రేవంత్ రెడ్డి జేజెమ్మ దిగి వచ్చినా మళ్లీ గెలవరు.ఈటల రాజేందర్ తెలంగాణలో నెంబర్ వన్ హుందాగా ఉండే నాయకుడు.ఈటల పార్టీలకు అతీతమైన నాయకుడు.అందరికీ సహాయం చేసేవారు.ఎన్నికలు అయ్యాక రాజకీయాలు మాట్లాడరు.7 సార్లు ఎమ్మెల్యే,ఒక సారి ఎంపీ,పదేళ్లు మంత్రి.అన్నింటికంటే ముఖ్యం ఆయన తెలంగాణ ఉద్యమకారుడు.మనిద్దరం కలిసి తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొని వద్దాం అని ఈటల నేను మాట్లాడుకుంటున్నాం.ఆయన సౌమ్యం,నేను స్పీడ్ ఏం జరుగుతుంది చూద్దాం.

**-ఎంపీ అరవింద్.**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి,పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇందూర్ ఆత్మగౌరవం గెలిచింది.కానీ మేయర్ పీఠం కోసం కాంగ్రెస్ పార్టీ ఇందూర్ ఆత్మగౌరవాన్ని ఎంఐఎంకు తాకట్టు పెట్టింది.రాష్ట్ర ముఖ్యమంత్రి,రాష్ట్ర అధ్యక్షుడు,మంత్రులు,ఎమ్మెల్యేలు అందరూ కలిసి గల్లీ గల్లీ తిరిగి ఇందూర్ గడ్డ మీద మన బీజేపీ ఒంటరిగా సాధించిన 28 స్థానాల్లో "సగం సీట్లు" కూడా వాళ్ళు గెలుచుకోలేకపోయారు.మున్సిపల్ ఎన్నికల్లో మీరు భారతీయ జనతా పార్టీపై నమ్మకంతో గొప్ప ఆశీర్వాదాన్ని అందించారు.అదే స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీని ఆశీర్వదించండి! మన గ్రామాలు,మండలాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే.. జిల్లా పరిషత్ చైర్మన్ పీఠం బీజేపీ కైవసం చేసుకోవాలి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620